భారతదేశానికి చవక రకం మోటారులు —4-వ పేజీ

వైద్యకళాశాలముందు అనంతపూరుకు రావాలి —2-వ పేజీ

216444

ఆంధ్రపత్రిక.

"బ్రిటన్ సౌభాగ్యమే ఇండియా దారిద్ర్యం" —3-వ పేజీ

సుభాష్ చంద్రబోస్ దేశద్రోహి కాడు —1-వ పేజీ

The Andhra Patrika, Madras. Regd. No. 1118. Vol 32. THURSDAY. 15th November, 1945. No. 188. వెల ఒకఅణా. Founder : K. Nageswara Rao.

"ఇతర దేశాలకు మా సామ్రాజ్యం దృష్టాంత ప్రాయం"

పాలస్టయిన్‌లో యూదుల ప్రవేశం

తాత్కాలిక, శాశ్వత ఫైసలాకు విచారణ సంఘం

బ్రిటిష్ అమెరికన్ ప్రభుత్వాల ఉమ్మడి ప్రయత్నం

బ్రిటిష్ పార్లమెంట్‌లో విదేశాంగమంత్రి బెవిన్ ప్రకటన

లండన్, నవంబరు 13: యూరప్‌కు వెంటనే యూదులవిషయం గూర్చి తూ విచారించడానికిన్నీ, సదరు విచారణ ఫలితాన్ని బట్టి పాలస్టయిన్ సమస్యను పర్యాలోచన చేయడానికిన్నీ ఉమ్మడిగా ఏర్పరచే ఆంగ్లో-అమెరికన్ విచారణసంఘ నియామకంలో అమెరికా సంయుక్త రాజ్యం బ్రిటనుతో కలిసి పనిచేస్తుంది. తాత్కాలికంగాను, శాశ్వతంగాను ఏమి పరిష్కారోపాయం అవసర మౌతుందో ఆలోచించి యీ సంఘమువారు బ్రిటిష్, అమెరికన్ ప్రభుత్వాలకు శిఫారసుచేస్తారు. బ్రిటిష్ విదేశకమంత్రి ఎర్నెస్ట్ బెవిన్ యీ మధ్యాహ్నం కామన్సుసభలో ఈ సైన చెప్పెనట్టిగా తెలిపాడు.

పాలెస్టయిన్‌లోకి యూదులు ప్రవేశించేవిషయములో రాజకీయంగాను, ఆర్థికంగాను, సాంఘికంగాను ఎలాటి సంగతి సందర్భాలు ఉన్నదీ విచారణసంఘంవారు ఖుద్దున విచారించి యూదులను, అరబ్బులను సంప్రదించినతర్వాత తమ శిఫారసులను తెలియజేస్తారు. అయితే తాత్కాలికపు ఏర్పాట్లు జరిగేంతలో మాసవారీ 1,500 మంది యూదులుచొప్పున పాలెస్టయిన్‌లో ప్రవేశించడానికి భంగమేమీ లేకుండా చూడగలుదులకే సైన తెల్పిన సంప్రదింపులు చేయడమగును.

ఆభరుకు పాలస్టయిన్ ఏదోమాదిరి ధర్మపాలన పద్ధతికి వస్తుందనిన్నీ, శాశ్వతమైన పరిష్కారం నిర్ణయించినప్పుడు ఐక్యజాతులవ్యవస్థకు విన్నవించడమగుననిన్నీ బెవిన్ చెప్పాడు.

1939 సంవత్సరపు ప్రకటననుబట్టి పాలెస్టయిన్‌లోకి యూదులప్రవేశం యీ సెలకి ఆగిపోవలసినది. బెవిన్ చేసిన యీ ప్రకటనవల్ల కాలక్రమం పట్టకుండా యింకా సాగుదల అవుతుందని రాయిటర్ అంతర్జాతీయ వ్యవహారవ్యాఖ్యాత తెలుపుకున్నాడు. అంటే తాత్కాలికపు ఏర్పాటు జరిగేవరకూ సెలకరి 1500 మంది యూదులు పాలెస్టయిన్‌లో ప్రవేశిస్తూనే ఉంటారు. ఈవిచారణసంఘ నియామకం కాలయాపనకోసం కాదనీ, శాశ్వత ఫైసలాయితీకి సుస్పష్టమైనమార్గం యిదేననిన్నీ భావిస్తున్నారు.

అమెరికా అధికార ప్రకటన

వాషింగ్టన్, నవంబరు 13: పాలస్టయిన్ సమస్యను పర్యాలోచించే నిమిత్తము బ్రిటిష్ అమెరికన్ ప్రభుత్వాలు ఉమ్మడిగా బహుసంఘాన్ని నియమించడమను నని వాషింగ్టన్‌లో నేడు అధ్యక్షుమందిరమునైన వైట్‌హౌస్‌నుంచి వెల్లడించారు.

ఒక లక్షమంది యూదులకు పాలస్టయిన్‌లోకి ప్రవేశ మిప్పించాలని అధ్యక్షుడు ట్రూమన్ బ్రిటిష్‌ప్రధాని అట్లీకి వ్రాసిన తెలుపుకూడా ప్రచురణ అయినది.

ఆ లేఖాంశాన్నే సమర్థిస్తున్నానంటూ ట్రూమన్ వేరేచేసిన ప్రకటనలో తెలిపాడు. అయితే పాలస్టయిన్‌లోని పరిస్థితులను బట్టి యీ పద్ధతిని నడిచే వీలులేదని బ్రిటిష్‌ప్రభుత్వం చెప్పినట్లున్న, యూరప్‌లోని యూదుల యావ బ్రిటిష్‌ప్రభుత్వానికి బాగా ఉందనిన్నీ ట్రూమన్ తెలిపాడు.

బెవిన్ ఉపన్యాసం

తన పక్షకమును విపదస్తు బెవిన్ పత్రికా విలేఖరులసభలో ఇలా ప్రసంగించాడు:

పాలస్తీను సమస్యను పరిష్కరించుట విషయములో నాకు అవకీర్తివస్తుంది అనే భయం పూర్తిగా వదులుకొని వ్యవహార సాధకోపాయమే ఆలోచిస్తాను. పాలస్తీ

2 వ పేజీ చూడుడు

ఇండొనీసియాకు సోషలిస్టు ప్రధాని

ప్రభుత్వంలోమార్పు: అధ్యక్షులు సోకర్నో

జాతీయవాదులతో సంప్రతించడానికి డచ్ అధికార్లసంసిద్ధత

బటేవియా, నవంబరు 13: సుల్తాను షహ్రీర్ అనే ఆయన ఇండొనీసియా ప్రభుత్వ ప్రధానమంత్రి అయాడు.

ఇండొనీషియా ప్రభుత్వాధ్యక్షుడు డాక్టరు సోకర్నోతో సంధి సంప్రదింపులు జరపడానికి డచ్చి ప్రతినిధులు ఒప్పుకున్నారని బ్రిటిష్ రాజ్యాంగశాఖమంత్రి ఫిలిప్ నోయెల్ బేకర్ నిన్న కామన్స్‌లో ప్రకటించాడు.

ఇండొనీసియా స్వాతంత్ర్య సమరానికి సంబంధించి ఇవ్వాళ ఈ రెండే ప్రధాన విషయాలు.

కొత్తప్రధాని

ఇండొనీషియా కొత్తప్రధాని సుల్తాన్ షహ్రీర్ యువకుడు. 36 ఏళ్ళవాడు. సామ్యవాది. ప్రస్తుతం దేశీయ, విదేశాంగ శాఖలను కూడా ఈయనే చూస్తూ ఉంటాడు.

ఈయనకు అత్యంత సన్నిహితుడూ, ఆప్తుడూ అయిన జకీఫుద్దీన్ సమాచార, పోలీసు, దేశభద్రత శాఖలను చూస్తూ ఉంటాడు.

అధ్యక్షుడు సోకర్నోయే

ఇప్పటికూడా డాక్టర్ సోకర్నోయే ప్రభుత్వాధ్యక్షుడుగా ఉంటాడు. ఆయనకు ఫ్రెంచి రిపబ్లిక్ అధ్యక్షుని హోదాతో సమానమైన హోదా ఉంటుంది.

కొత్త ప్రధాని షహ్రీర్ అ. అ. ప్రె. విలేఖరితో మాట్లాడుతూ జనవరి మాసం ఆఖరులోగా ఎన్నికలు జరగడం ఖాయం అనీ, మంత్రులకు విస్తృతాధికారాలు ఇవ్వడ మౌతుందనీ అన్నాడు. బ్రిటిషువారితో సహకారం నెరపడం, డచ్చివారితో కలుపుగోలుగా ఉండడం తమ ప్రభుత్వ విధానం అని కూడా ఆయన అన్నాడు.

'నేను జాతీయవాదిని. కొత్తప్రభుత్వం పాత ప్రభుత్వం వలెనే జాతీయా శయాలతోనే పనిచేస్తుంది. మాకూ డచ్చివారికీ ఏ విషయంలో నైనా ఏకాభిప్రాయం కుదిరితే ఇండొనీషియా సమస్యల పరిష్కారానికి పరస్పరం సహాయం చేసుకుంటాం. కలుపుగోలు తనం ఏర్పడేందుకు నేను కృషిచేస్తాను' అనికూడా ఆయన అన్నాడు.

సురబయా విషాదగాథ

ఇంతవరకూ ఇండొనీషియా ప్రభుత్వ విదేశాంగమంత్రిగా ఉంటూండిన సోబాజ్జో, బ్రిటిషువారి ఆధీనంలోఉన్న బటేవియా రేడియోలో మాట్లాడుతూ బ్రిటిష్‌వారు ఇండొనీషియన్ల భయాన్ని గ్రహించలేక పోవడమే 'సురబాయా విషాదగాథకు' కారణమని అన్నాడు. బ్రిటిషువారు డచ్చివారికి మార్గం సరిచేసి పెడుతున్నారా అన్నదే ఇండొనీషియన్ల భయం. ఈ భయానికి గతం లేకపోలేదు. బ్రిటిషువారు బటేవియాను స్వాధీనంచేసుకున్న తర్వాతనే డచ్చి బలగాలూ, డచ్చివలస పరిపాలనోద్యోగులూ అక్కడకాలు పెట్టారు. బ్రిటిషువారు ఆక్రమించుకున్న ప్రాంతాలన్నిటిలోకీ డచ్చివారుకూడా ప్రవేశిస్తారనే ఇండొనీషియన్లు భయపడుతున్నారు అని సోబాజ్జో ప్రకటించాడు.

కొత్త మంత్రివర్గం

కొత్త ప్రధాని తన మంత్రివర్గానికి పేర్కొన్నవారి పేర్లను డా॥ సోకర్నో అంగీకరించాడు. అంగీకరించవద్దని సోబాజ్జో మొదలైనవారు సోకర్నోను కోరారు. అంగీకరించకపోతే తన అధ్యక్షతను పని చేసే జాతీయ కేంద్రసంఘానికి చెందిన వారందరు రాజీనామా లిస్తారని షహ్రీర్ బెదిరించాడు.

ఈ మంత్రివర్గం మార్పునుగురించి మాట్లాడుతూ, ఇండొనీషియా రిపబ్లిక్ జీవితానికే ముప్పుకలిగించే రాజకీయ కల్లోలం ఇది అని ఒక ప్రముఖుడన్నాడు.

అలయిడ్ యిండస్ట్రియల్ డిస్ట్రిబ్యూటర్సు లిమిటెడ్.

140, ఆర్మీనియన్ వీధి,

జి. టి. మదరాసు.

బోల్ షెల్లింగు లిమిటెడ్సు

For

మెట్టవారు కెమికల్ అండ్ యిండస్ట్రియలు కార్పొరేషన్ లి॥

ఇందుమూలమున సంతోషపూర్వకముగ తెలియజేయుచు జేమనగా, మా

బెజవాడ బ్రాంచి

'గుర్నారుపేట, 19/151 గోపాలకృష్ణ రోడ్డుపందు

1945-వ సం॥ నవంబరు 12-వ తేదీనుండి తెరవబడినది.

కృష్ణా, గోదావరి జిల్లాలోని మా కాంట్రాక్టరు లందరు

వారి యెంక్వయిరీ లన్నియు

మా బ్రాంచి ఆఫీసుకే పంపగోరుచున్నాము.

అమెరికన్ కాంగ్రెస్‌లో అట్లీ ఆత్మస్తుతి

"మంచి బేరగాళ్లం కనుక సంపన్నులైన కాంట్రాక్టర్లను చూచుకుంటాము"

యుద్ధకాలంలోనే భారతదేశానికి సంపూర్ణాధికారం కల్పించామనిప్రకటన

వాషింగ్టన్, నవంబరు 13: "మాదేశ ప్రజల జీవన ప్రమాణాన్ని ఇంకా ఎక్కువచేయాలని ప్రయత్నిస్తున్నాము. మిగిలిన దేశాలతో వ్యాపారం చేస్తేనే మా ప్రయత్నం సఫలమౌతుంది. మంచి వ్యాపారంచేస్తూ మాకు సంపన్నులైన కాంట్రాక్టర్లు లభించాలని కోరుకుంటాము." అని బ్రిటిషు ప్రధాని అట్లీ నేడు అమెరికన్ కాంగ్రెస్ సంయుక్తసమావేశంలో ఉపన్యసిస్తూ చెప్పారు.

మా దేశాన్ని స్వర్గధామంచేస్తూ లైబనరకంగా ఉంచలేమని మా విశ్వాసం. ఎలాటి వివక్షతలు లేని మానవసౌభ్రాతృత్వమే మా లేబర్ ఉద్యమానికి మూలం. అందువల్లనే కాక వ్యవహార దృష్ట్యాకూడా మా ఈ విశ్వాసం నెల్లుకనే మా అభిప్రాయము అని అట్లీ తెలిపాడు.

జాతీయంగాను, అంతర్జాతీయంగాను అన్యోన్యత అనే సదాచారముంటేనే మన నాగరికత నిలుస్తుంది—ఈ సంగతి మించిపోకముందే ప్రతివారికీ నచ్చజెప్పాలి. ఇదే నేడు మనంచేయాల్సిన మహాకర్తవ్యం అని అట్లీ లోకానికి చాటిచెప్పాడు. ఆయన ఉపన్యాస సారాంశం యిది:

ఐక్యజాతుల సంస్థాపన ఆయా ప్రభుత్వాల ఒప్పందం మాత్రమే కాక దేశదేశాల్లోని జనసామాన్యపు హృత్కవిలెగా ఉండాలి.

ప్రళయాంతకములైన ఆయుధాలు తయారవుతున్నవి. వాటివల్ల ప్రపంచం

(2 వ పేజీ చూడుడు)

"జావానుండి బ్రిటిష్ సేనలను వెంటనే ఉపసంహరించాలి"

బ్రిటిష్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక హెచ్చరిక

లండన్, నవంబర్ 13: 'త్రాసు డచ్చి సామ్రాజ్యతత్వం వైపుకు మొగ్గే విధంగా చేయడానికి బ్రిటిష్ సైనిక బలాన్ని క్రూరంగా ఉపయోగిస్తున్నారు' అంటూ జావాలో బ్రిటిషువారు అమలుచేస్తున్న సైనిక చర్యల విషయమై 'డెయిలీ వర్కర్' పత్రిక ఒక ప్రధాన వ్యాసం ప్రకటించింది "జావాను వదలండి" అని ఈ వ్యాసానికి శీర్షిక పెట్టింది.

తమ సామ్రాజ్య తత్వానికి ఇండొనీషియన్లను బానిసలుగా చేసుకోవడమే డచ్చివారి లక్ష్యం. పెద్ద ఎత్తు పోరాటానికి ఒక్కొక్క బ్రిటిషు సైనికాధికారి రంగంలోకి దిగిన కొద్దీ, పరిష్కారం విషయంలో డచ్చివారు కొమ్ము ఎక్కువౌతారు.

ఆస్ట్రేలియాలోని లేబర్ ప్రభుత్వం మాదిరిగానే బ్రిటిష్ లేబర్ ప్రభుత్వం కూడా ఇండొనీషియా రాజకీయాలలో కలుగచేసుకోకుండా ఉండాలి. ఇందుకు లేబర్ ఉద్యమం ఒత్తిడి తేవాలి.

సైనిక చర్యలను తక్షణమే విరమించాలి. బ్రిటిషు బలగాలను ఉపసంహరించాలి. అప్పుడే సరైన సంప్రతింపులు సాగేందుకు సావకాశం సమకూరుతుంది. అని ఆ పత్రిక వ్రాసింది.

బ్రిటన్ భారతదేశాల సంబంధాలతో పోలిక

ఇండొనీషియాలో రేగిన అశాంతి యెడల డచ్చి ప్రభుత్వం వహిస్తున్న వైఖరి 25 ఏళ్ళనాడు ఇంగ్లీషు కన్సర్వేటివ్‌పార్టీ వ్యక్తి ఒకడు గాంధిజీ యెడలా, భారతదేశం యెడలా వహించిన వైఖరితో పోలివుంది. అని అంస్టర్‌డామ్‌లో 'మాంచెస్టర్ గార్డియన్' పత్రిక ప్రత్యేక విలేఖరిగా ఉంటున్న అతడు వ్రాశాడు.

ఒక కొత్త వ్యక్తి ఇండొనీషియాను గురించి అడిగిన ప్రశ్నలకు ఈ దినవ అంశాలు ప్రత్యుత్తరంగా వచ్చాయట.

డాక్టరు సోకర్నో ఎవ్వరికీ ప్రతినిధి కాడు. తలతిరుగుడుగాళ్ళయుతా కొంక దానికి అతడు నాయకుడు. వారిపైనా అతడు అదుపులో ఉంచలేడు. వారు ఎవ్వరికీ ప్రతినిధులుకారు. జనాభాలో నూటికి 90 మంది వ్యవసాయదారులు. వాళ్ళకి రాజకీయాలంటే ఏమీ పట్టదు. కనుక ఇప్పుడు డచ్చి ప్రభుత్వం పిల్లకోరికలకు అనుగుణంగా ప్రవర్తించి ప్రజలతో ఉన్న సంబంధ బాంధవ్యాలలో మార్పు తేవడం ప్రజాస్వామిక సూత్రాలకు విరుద్ధం.

కిందటి యుద్ధం అయిన తర్వాత భారత సమస్య విషయంలో బ్రిటను వహించిన వైఖరికీ, ఇప్పుడు ఇండొనీషియా విషయములో హాలెండు వహిస్తున్న వైఖరికీ కూడా పోలికవుంది. ఈ రెండు సందర్భాలలో నూకూడా పాశ్చాత్య ప్రభుత్వం వారు తాముచేసేది 'చాలాస్వల్పం, చాలా బాగు' అనేభావం జాతీయవాదులకు కలిగించారు.

ఇప్పుడు డచ్చివారు ఇండొనీషియాలో అంతకలహాలమీదా, బ్రిటిషువారి ఆయుధబలంమీదా ఆశ పెట్టుకొని ఉన్నారు.

అరబ్బీ రాజ్యస్థాపన అగత్యం

యూదుల విషయంవేరు పాలస్టయిన్ విషయంవేరు

అట్లీకి అరబ్ ఆఫీసు తంతి

వాషింగ్టన్, నవంబరు 13: "అరబ్బీ రాజ్యస్థాపన ప్రజాతంత్రబద్ధంగా వెంటనే జరిగితేనే పాలస్టయిన్ సమస్య పరిష్కారం కావచ్చునని అరబ్ దేశాలు భావిస్తున్నవి. అలా వెంటనే చేయడానికి నిశ్చయించిన"వని అరబ్ ఆఫీసు బ్రిటిష్ ప్రధాని అట్లీకి తంతి పంపింది. యురప్‌లో స్థానభ్రష్టులైన యూదులవిషయం వేరు, పాలెస్టయిన్ విషయంవేరు. రెంటికీ ఎక్కడా సంబంధంలేదు. మొదటిది కారుణ్యవిషయం, ప్రపంచానికి సంబంధించింది. రెండోది రాజకీయం, స్థానికంగా పరిష్కారం కావలసినదని అరబ్బులు తెలిపారు.

'సుభాస్‌చంద్రబోస్ దేశద్రోహికాడు'

రూన్సీరాణి పటాలపు మేజర్ లక్ష్మి వాక్కులు

'నేనింకా ఆజాద్ హింద్ ఫౌజీ మనిషినే'

రంగూన్, నవంబరు 13: ఆమె డా॥ లక్ష్మి స్వామినాథన్ యం. బి. బి. యస్. అమెరికన్ ఎసోసియేటెడ్ ప్రెస్ విలేఖరి ఆమెతో చాలాసేపు, మాట్లాడి వెళ్లిపోబోతూ "స్వదేశంచేరిన తర్వాతకూడా దేశానికై పాటుబడతావుగదా" అన్నాడు. "ఆహా! ఆపని నిరంతరం జరుగుతూనే ఉంటుం" దన్నదామె.

ఆ విలేఖరి యిలా వ్రాస్తున్నాడు:

ఈమె తల్లి, ఇద్దరు సోదరులు, ఒక సోదరి ఇండియాలో ఉన్నారు. అక్కడికీ ఇక్కడికీ ఉత్తర ప్రత్యుత్తరాలు నడుస్తున్నవి.

డాక్టరు లక్ష్మి రూపవతి. సాదా తెల్లని చీర, ఆకుపచ్చ అంచు ది కట్టుకుంది. కళ్ళూ, పెదిమలూ సింగారించింది. ఆమె సంభాషణ క్రమంలో సుభాష్‌చంద్రబోసు లేదా ఆజాద్ హింద్ పౌజు నూట వచ్చినపుడల్లా నల్లనికళ్లు నిగనిగలాడినవి.

ఆమె మాట్లాడినంతసేపూ ఎందుకో పరమజాకయాకంగా ఉంది. ఏదో రహస్యం దాచుకోవలసింది ఉన్నట్లు, దాని దాపరికానికి ఆమె బద్ధురాలయినట్లు తోచింది. ఆమె ముఖభావాన్ని తప్పించి ధారాళంగా మాట్లాడింపుటం అంత సులభమనిపించలేదు.

ఏదో అడగనప్రశ్న ఎక్కడ అడిగిపోతారోఅన్నట్లు ఆమె పరమజాగ్రత్తగా ఉన్నది. సంక్షేపంగా జవాబులు చెప్పింది. ఒకటి రెండు ముక్కల్లో కొన్ని తేల్చేసింది.

బ్రిటిష్ గెరిల్లాదళాలు ఈమెను టూంగూకు వైరృతిగామాచ్ నద్ద గడచిన జూన్ ఒకటో తేదీనపట్టుకున్నవి.

2-వ పేజీ చూడుడు

చైనా అంతర్యుద్ధం

ప్రభుత్వసేనల విజయం

చుంకింగ్, నవంబరు 13: మంచూరియాకుపక్కనే యాంకైమేన్ సేనలకు ప్రతిబంధకముగానుండిన సున్‌హైకౌన్ అను స్థలం ప్రభుత్వసేనల ఆధీనమైనదని తటస్థస్థానాలనుండి వార్త తెలిసింది. ఈ పట్టణం సిపింగ్‌మాన్ రైలుమార్గంలో కమ్యూనిస్టులచేతుల్లో నుండెను. ఈ వార్తను కమ్యూనిస్టు అధికారులు గృహసరుపలేక పోయినప్పటికి ప్రభుత్వసేనలు ఆ పట్టణానికి సమీపించినట్లు గూర్చిన కమ్యూనిస్టు ప్రకటనలో వారు ఒప్పుకొన్నారు. ఈ పట్టణానికిగాను జరిగిన పోరాటం తప్ప యితరస్థలాలలో పోరాటం స్తబ్దముగా నుండెను. నవంబరు 20 వ తేదీని మళ్లీ కమ్యూనిస్టులకు ప్రభుత్వవర్గాలవారికి సంభాషణలు జరుగనున్నందున పోరాటం కొంత మందగించినది.

అమెరికన్ సహాయ్యం

అమెరికావారు చైనాకు యెక్కువ సైనికసహాయ్య మొసగేవిషయమై జరుపుతున్న సంభాషణలు చురుకుగా సాగుచున్నవని అమెరికన్ సేనాని లెఫ్॥ జనరల్ వెడిమేర్ గారు యీవాళ విలేఖరులతో చెప్పారు. యుద్ధకాల అరువుకట్టులు ఒకటి బడిక అనుసరించి జపాన్‌వారితో పోరాడుటకు 39 చైనాడివిజనులను సర్వసన్నద్ధము చేయటానికి అమెరికా ఒప్పుకొన్నదనిన్నీ అందులో 20 డివిజనులు మాత్రమే తయారైనవనియు మిగతా డివిజనులు ఇకమీదట తయారుకావలసియున్న దనియు ఆయన చెప్పాడు. చైనాకు ఈ విధమైన సైనిక సహాయ్య మొసగుటకు అమెరికా మొదట చేసుకొన్న ఒడంబడికేగాని కొత్తకాదని అన్నారు. (రాయిటరు)

జనరల్ డిగాల్‌కు మళ్లీప్రభుత్వాధిపత్యం

పారిస్, నవంబరు 13: ఫ్రెంచిప్రభుత్వాధిపతిగా జనరల్ డిగాల్‌ను మళ్లీ ఎన్నుకున్నారు. ఆయనకు 555 ఓట్లు వచ్చాయి.

ఓట్లు ఇవ్వడానికిముందు ఒక ప్రముఖుడు సామ్యవాదులూ, ప్రగతిపక్షస్థులూ జనరల్ డిగాల్‌కు ఆసరాగా ఉంటారని ప్రకటించాడు.

ప్రభుత్వానికి తాత్కాలికంగా అధ్యక్షుడుగా ఉండడానికి డిగాల్ సమ్మతించాడు.

ఎక్స్‌ట్రా ఫైన్ ఎలా సిగరెట్లను ప్రజలు అంతటంతకు విశేషముగా దాచుచుంటువల్ల. ఇతర రకములు ఎలా సిగరెట్లను బదులుగా చలామణీ చేయబడుచున్నవి. అందువల్ల దానిని నివారించి, ఎలా సిగరెట్లను త్రాగు ఆనందంపొంది ప్రజలు వాటిని సులభముగా చూచుటకోసమే గుర్తించుటకు గాను, సిగరెట్టుమీది రకము పేరు పెద్ద అక్షరములలో నల్లరంగులో వ్రాయబడియున్నది.

నెం. 1 లో చిత్రములో వ్రాయబడినది.

నెం. 2 లో పొడవుపట్టి చూపబడినది. దానిని దానిగా గమనింపుడు.

అని 50 సిగరెట్ల పెట్టెలలోనూ కొనుడు.

Greens' Advtg. Svs. (G T 300) Golden Tobacco Co. Bombay 24

కావలెను

గుంటూరుజిల్లా, పేరు గల రాష్ట్ర గ్రామములలో శ్రీ వెంకట్ ఏ అండ్ ఆయిల్ అండ్ కండిషనర్ ఫ్యాక్టరీకి ఏజంటు కావలెను.

1. రాబిన్ ఆయిల్ ఇంజను, కోలు స్టార్టింగు, 7 బోర్ 8 హెచ్.పి. టైపు, 60 లేక 70 హార్సు పవరుగో పెల్బుమాడ కలిగినది.

2. రాబిన్ ఆయిల్ ఇంజను, కోలు స్టార్టింగు, 60 హార్సు పవరు పెల్బుమాడ కలిగినది.

3. క్రాస్లీ ఆయిల్ ఇంజను, కోలు స్టార్టింగు, 60 హార్సు పవరు, పెల్బుమాడ కగిలినది.

అమ్మదలచినవారు పేరు క్రింద పెట్టిన వారికి వ్రాయ వార్తలు :

వేలుగూరి శరభయ్యగుప్త,
సత్తెనపల్లి, గుంటూరు.

ఉచితము
నిజమైన చేతిగడియారము

మా స్టాండర్డు న్యూగోల్డువ్యాక్తిపరచుటకు, ప్రస్తుతం ఒకజత ఫ్యాన్సీనాజులు, టొంబియిఫ్యాషన్ 2 వుంగరాలు, లాకెటులో ఒక మెడగొలుసు, ఒకజత చెవిపోగులుగల ఒక కాంబిన్ సెట్టు, అన్నిమంచి డిజైనులుగలవి యీకన్వెషన్ తీసివేయక ముందే వ్రాసికొనువారికి యివ్వదలచినాము.

ఒక నిజమైన చేతిగడియారం - స్విస్ తయారిపు-10 ఏండ్లు గ్యారంటీ గలది. మా యేజన్సీ షరతులప్రకారం యేజంట్లకు ప్రత్యేకంగా యివ్వబడును. వెంటనే వ్రాసికొనుము. 4 (2-150)

UNITED TRADERS, P.B.190, CAWNPORE

రు 1000 లు బహుమతి
నిలచిన బహిష్టు

నిలచిపోయిన బహిష్టును మెన్సో లైన్ ఎల్సు ఒక రోజులో ప్రసరింపును. ధరీదు రు 5/8/- వెంటనే పనిచేసి సులభముగా కళ్యాణమును యీవిధి పోగొట్టు మెన్సో లైన్ ఫెవర్ రు 12/4/-

సంతానని గ్రహము

"వంపా" స్వాభావికంగా అయి వెంట్లవరకు సంతానమును ఆపును. ధరీదు రు 5/4/-లు. శాశ్వత నిగ్రహమునకు రు 10/4/-లు. 100% గుణము గ్యారంటీ. మెన్సో లైఫ్ గాని వాంపాగాని పని చేయదని నిరూపించువారికి రు 1.000 బహుమతి.

KAVIRAJ L. SINGHA, B. R. V. B.
(A.P.M.) Gawalmandi, LAHORE, Ja (2-30)

నరాల దౌర్బల్యం

మీకు జీవితం దుర్భరంగాను, విసుగు పుట్టించునదిగాను వున్నదో, నాదీ వైద్యునికి- కాయకల్ప చికిత్సకు జగత్ప్రఖ్యాతిగాంచిన డాక్టర్ నారూగారి సలహాపొందండి ఆయన మిమ్ము పరీక్షించి, మీకు నరాల దౌర్బల్యం దీర్ఘవ్యాధులు, రతి దౌర్బల్యం, నరపటుత్వలోపం, మూలశంక మున్నగు వ్యాధు లేమైనా వున్నదో. వాటి వివరణచు సరియైన పద్ధతిని మీకు సూచిస్తాడు. చిరుప్రాయములోనే వృద్ధత్వ లక్షణాలు బయలు దేరకుండా చేయుటలోసహా సకల విధములగు నాడీ వ్యాధులను ఆయన సంతృప్తికరంగా కుదర్చగల రనడానికి వారికుగల విశేషానుభవమే మీకు నిదర్శనం,

డాక్టర్ నారూ
నారూ ఆసుపత్రి
24- ద్రాడ్వే, మద్రాసు
మరియు
డాక్టర్ నారూ
233, అవెన్యూ రోడ్డు,
(సిటీ మార్కెట్ పైన) బెంగుళూరు సిటీ.
మేనేజర్ అండ్ అసిస్టెంటు ఎ. బి. బి.
డాక్టర్ ఎ. జి. అని

సంప్రదించు వేళలు
ఉదయము 8 నుంచి 12 గంటలవరకు
సాయంకాలం 4 నుంచి 9 గంటలవరకు.

ప్రతి వనితకు, గర్భకోశసంబంధమైన వ్యాధులనుండి విముక్తి కావుటకు, ఆనందం చేకూర్చుతుంది.

వైద్యులవారికి, ఆంధ్రపత్రికలకు, పంపబడును
ఏజంట్లు:
సీతారాము జనరల్ స్టోర్స్,
పిఠాపురం బాబాగారి బజారు - మధురై.

గంటల పంచాంగం

పార్థివ సం॥ కార్తిక శు॥ దశమి 1945 సం॥ నవం 15 గురువారం సూ॥ వ 8 25 పూర్వాహ్ణ 9-56 మధ్యాహ్నం 1-1 మం 2-32 కు.

శు॥ ఏకాదశి ఎవం 16 శుక్రవారం సూ॥ వ 6-35 సా॥ 4-27 ఉ॥ 2-39 సర్వం గం॥ 1-54 మం 3 24 కు.

ఇష్టకామ్యం:-

ఆంధ్రపత్రిక

పార్థివ సం॥ కార్తిక శు॥ దశమి
గురువారము

బ్రిటన్ కొత్త పథకము

యూదుల సమస్యా పరిష్కారమునకు బ్రిటిషు ప్రభుత్వ పథకమును వివరించుచు విదేశాంగమంత్రి ఎర్నెస్టుబెవిన్ పాలస్తీనా విషయమున వెల్లడించిన యభిప్రాయములు, వీరి లోగడ ప్రసంగముల గమనించిన వారి కెట్టి ఆశ్చర్యమును కలిగింపవు. విదేశాంగ విధానమునందే గాక, ఇతర అన్నిరంగములందును బ్రిటిషు కార్మిక ప్రభుత్వము వెనుకటి ప్రభుత్వం అడుగుజాడలలోనే నడుచుకొనునని మరొక పర్యాయము స్పష్టమైనది. ఈ సమస్యాపరిష్కారమునకు తన ప్రతిష్ఠను ఒడ్డెదనను బెవిన్ ప్రకటన కెవ్వరు ఎట్టి ప్రాధాన్యమును ఇవ్వజాలరు. వీరి ప్రతిష్ఠ పదవీ స్వీకరణమాది క్రమముగ తగ్గుచు వచ్చినది. నే డెంత శేషించియున్నదో వారికె తెలియవలెను.

పాలస్తీనా పరిస్థితులను తెలిపిన బెవిన్ నేటి విషమ పరిస్థితులకు కారణభూతు లెవరో ప్రకటింప లేకపోయిరి. తమ విధానమందలి లోపముల నంగీకరింపగల సాహసము లేకపోయెను. కాని బ్రిటన్ ప్రాజాపత్యము వహించిన ప్పటి నుండియు పాలస్తీనాలో యూదులకు, అరబ్ ప్రజకు నిత్యసంఘర్షణలు జరుగుచుండినవని మాత్ర మంగీకరించిరి. ఈ స్థితికి బ్రిటిషు విధానమె కారణమని చరిత్ర ఋజువు చేయుచున్నది. అంతే గాక ఇట్టి 'అశాంతి' బ్రిటను కోరుతూ వచ్చినని కూడ ధ్రువపడుచున్నది. "ప్రపంచ రాజ్యమగు బ్రిటనుకు పాలస్తీనాలో అవసరమైనది అక్కడ తన యాధిపత్యమును నిలబెట్టుకొనుట కొక సాకుమాత్రమె. బాల్ఫర్ ప్రకటన ఇందుకు తోడ్పడినది" అని ఆంగ్లరచయిత మైకేల్ గ్రీన్‌బర్గ్ విస్పష్టముగ ప్రకటించెను.

పాలస్తీనాకు అంతర్జాతీయ ప్రాముఖ్యముండినంత కాలము బ్రిటను తన యాధిపత్యమును నడుపుకొనజాలదు. గోగోళికముగ పాలస్తీనా బ్రిటిషుసామ్రాజ్యమున కత్యంత ప్రధానము. సూయజ్, ఆసియా, ఆఫ్రికాల మధ్య వారధివలె ఉపయోగపడును. కనుక బ్రిటను ఆసియా, ఆఫ్రికా ఖండములందలి ఆస్తులను నడుపుటకు సిద్ధపడినంత వరకు పాలస్తీనాలో శాంతి ఏర్పడుట దుర్లభము. కనుకనె బెవిను సూచించిన మాత్ర పథకము నందు కూడా ప్రాజాపత్య ఉపసంహరణ విషయమున అసందిగ్ధముగ తమ యభిప్రాయములు వెల్లడింపవలిగిరి. ప్రాంక్, అమెరికాలు కలిసి ఏర్పాటుచేయు విచారణ సంఘము నిలిపివేయ వలెనని ప్రస్తుత 'మాండేటు' ప్రతిష్ఠిత 'రక్షిత రాజ్యము'గ మార్చుటకు సూచనలు చేయగలదని బెవిన్ విశదీకరించెను. అరబ్ ప్రజలు కొత్త ప్రతిపత్తిని అంగీకరింపనందుటకు ఆట్లీ, ట్రూమాన్‌లకు అరబ్ లీగ్ పంపిన విన్నపమే సాక్ష్యము. పాలస్తీనా బ్రిటన్‌కు మాండేటు రాజ్యముగ సంక్రమించినప్పుడు దేశస్వాతంత్ర్యము, స్వపరిపాలన ప్రస్తావన వచ్చియుండలేదు. ఇతర దేశముల విషయమున ధర్మకర్తృత్వమునహించు దేశములు, రక్షిత దేశములు క్రమముగ స్వపరిపాలన కర్హత పొందునట్లు చూడవలసియుండెను. పాలస్తీనావిషయమున బ్రిటన్‌కు అట్టి బాధ్యత లేకుండెను. ఎంత కాలము బ్రిటన్‌కు మాండేటుగా నుండవలెనను విషయముకూడ నిర్ణయము కాలేదు. తిరిగి నేడు పాలస్తీనా ట్రస్టీ షిప్ దేశముగ మార్చుచెందిన ముందు ఎంత కాల నిట్లుండవలెనను విషయమును కూడ బెవిన్ స్పష్టము చేయలేదు.

బెవిను తెలిపిన కొత్తపథకము నందు ఒక్క సుగుణమున్నది. యూదుల సమస్యను కేవలము పాలస్తీనాసమస్యగ ఎంచక ప్రపంచసమస్యగ గుర్తించినది. పరిష్కార సూచనలు ఐక్యజాతుల సంఘ పరిశీలనకు రాగలవు. ఇంతకుమించి బ్రిటిషు పథకమునందు గాని, బెవిను ప్రసంగమునందు గాని పేర్కొనదగిన విశేషము లేమియు లేవు.

స్థిరపరిష్కార విషయమై ఇవి ఇంత అసంతృప్తిగనుండ ప్రస్తుత విషమపరిస్థితుల తొలగించుట కివి యేవిధముగను ఉపకరింపవు. పైపెచ్చుమరింత క్లిష్ట మొనర్పగలవు. బ్రిటిషుప్రభుత్వము 1939 వ సంవత్సరములో ప్రకటించిన శ్వేతపత్రము ననుసరించి యూదుల వలస ఈమాసాంతముతో ముగిసిపోవలెను. కాని బెవినుప్రసంగము వలన, అంత్యపరిష్కారము జరుగువరకు పాలస్తీనాకు యూదులు ఈ ప్రకారము వలస వెళ్లుటకు వీలగును. అరబ్బులీ వలసను ప్రతిఘటించి తీరెదరనుటకు సందేహము లేదు. ఇందువల్ల అంత్యపరిష్కారము కష్టతరముకాక తప్పదు. "మాండేటు" ఉన్నంతకాలము, బ్రిటను అందుకు సంబంధించిన విధులను బాధ్యతలను వదులుకొనజాలదని బెవిన్ ప్రకటించెను. కాని ఐక్యజాతులసంఘ మేర్పడుటతో బ్రిటనుకు మాండేటుగ నిచ్చిన నానాజాతి సమితి అంతరింప "మాండేటు" ఇంకను ఉన్నదనియు, అందుకు సంబంధించిన వేరొక బాధ్యతలున్నవనియు బ్రిటిష్ విదేశాంగమంత్రి ప్రకటించుట వింతగ కన్పించుచున్నది. తాత్కాలిక పరిష్కారము విషయమునగాని, స్థిరపరిష్కార విషయమునగాని అరబ్ ప్రజల యభిప్రాయమును తెలుసుకొన అవసరమును వీరు గుర్తించినట్లు కన్పించదు. బ్రిటన్ ప్రకటనములలో అరబ్ ఆశయముల యెడ సానుభూతి కనుబరచినను, ఆచరణలో మాత్రము యూదుల పక్షపాతమునె ప్రదర్శించుచు వచ్చెను. ఇందుకు కారణము జియొనిస్టు నాయకుడు మెక్సికో యుసిస్ఖూడా పది సంవత్సరముల క్రిత మే తెలిపియుండెను. "పాలస్తీనా పూర్తిగ అరబ్ రాజ్యమయిన బ్రిటను రేపోమాపో ఈజిప్టునుంచి నిష్క్రమించుచున్నట్లు పాలస్తీనా నుంచి కూడ నిష్క్రమించవలసివచ్చును యూదులు అధిక సంఖ్యాకులుగ నున్న పాలస్తీనా బ్రిటన్ అనవసరదేశమును నుంచివేయును." కనుక బ్రిటన్ యూదులనలసను ప్రోత్సహించుచు వచ్చినది. బ్రిటిషు ప్రతిపాదన లేవియు అరబ్‌ల సంతృప్తిపరచలేకున్నవి.

పెద్ద ముస్లింలందలి ముఖ్యముగ భారతదేశమందలి ముస్లింల అభిమానమును, సద్భావమును సంపాదింప ప్రయత్నించెను. భారతదేశమున కులమత వివక్షత లేక భారతీయులు యావన్మందీ పాలస్తీనా విషయమున ఒకే యభిప్రాయమును వెల్లడించిరి. అరబ్ ఆశయముల యెడ తమ సానుభూతిని ప్రకటించెను. ఒక్క పాశ్చాత్య దేశములందు తప్ప, ప్రపంచమున మరే దేశములు పాలస్తీనాలో యూదుల రాజ్యమేర్పరుచుట న్యాయమని అంగీకరించియుండలేదు. అట్టితరి బెవిను భారత ముస్లింలను విడిగ పేర్కొనుటలో బ్రిటిషు సంప్రదాయసిద్ధమగు రాజనీతినె ప్రదర్శించిరి. నేడు ఎంతటి మధురభాషలో మాట్లాడినను ముస్లింలు బ్రిటిషు వాగ్దానములకు అదనపు ప్రాధాన్యము నివ్వరు. పైగలు రాజుకు విదేశాంగమంత్రిగనున్న బౌసిబె అబ్దులుహాది బ్రిటిషు వాగ్దానముల గురించి తెలిపిన యభిప్రాయమునె ముస్లిం లందరు నేటికిని అంగీకరింతురనుటకు సందేహము లేదు. "బ్రిటిషు వాగ్దానములు, ఒడంబడికలు, కేవలము సమయానుకూలముగ నుండును. తమ అపేక్షపై నాధారపడి యుండును. అవసరమునకు తగినట్లుగ వీటిని మార్చుటకు, సవరించుటకు, వేరు విధముగ అన్వయము చెప్పుటకు బ్రిటిషుప్రభుత్వ మెప్పుడు సిద్ధముగ నున్నట్లు కన్పించును." ఇది అబ్దుల్‌హాది అభిప్రాయము.

బెవిన్ ప్రసంగము, ముస్లింలను సంతృప్తి పరచలేకపోగా, అరబ్‌లు ఈ కొత్తపథకమున కసంతృప్తి వెల్లడించిరి. కొత్తసమస్యల నుత్పన్నము చేయుచున్నది. పాలస్తీనా సమస్యను సామ్రాజ్యదృక్పథముతో పరిశీలించినంత కాలము ఈ సమస్య ఇట్లెయుండును బెవిన్ ఆశించిన శాంతి, సౌభాగ్యములు లభ్యముకావు.

పాలస్తీనా

1 వ పేజీ తరువాయి

నులోనున్న యూదులకు అరబ్బులకు ఏర్పడిన సంఘర్షణను శాంతింపచేసి ముందుగా దేశమధ్యంలో కలహములు లేకుండా సమాధానపరచాలి. తద్వారా పాలస్తీను యొక్క భవిష్యదభివృద్ధికి ఏర్పాట్లు చెయ్యాలి.

మధ్యధరాసముద్ర తూర్పు ప్రాంతములోను, మధ్యప్రాచ్యములోను, భారతదేశములోను ఉన్నటువంటి 60 కోట్ల ప్రజల భవిష్యత్ క్షేమాభివృద్ధి లన్నియు పాలస్తీనాలో శాంతి సమాధానములను నెలకొల్పుటపై ఆధారపడియున్నవి.

ఈ ప్రజానీకమునకు ప్రజాస్వాతంత్ర్య ప్రభుత్వాధికారము నివ్వవలెననియే నా సంకల్పము. అది నాకు స్వప్నమాత్రముగా నున్న మహత్తమమైనకోరిక. కాని, యీ ఆశ్చర్యకర పథకమునకు ఒక్కటే పెద్ద ఆటంకము. జాతినైమ్యములు, మతనైమ్యములు ప్రబలుటవల్ల సఖ్యతగాని, సమాధానంగాని లేకుండా పాలస్తీనాలో సంక్షోభం యెక్కువైంది. పాలస్తీను దేశం చిన్నదే. ఆవిధంగా ఆలోచిస్తే అది పెద్దసమస్యకాదు. కాని దానిమూలంగా నేడు ప్రపంచంలో సగంతంత బాధింపబడిన దనుచున్నది. పాలస్తీనాసమస్య పరిష్కారమైతేనే గాని, మిగిలిన సమస్యలన్నీ సుఖంగా పరిష్కారం కావు.

భారతదేశసమస్యకుకూడా పాలస్తీనా సమస్యయే కీలకంగా ఉంది.

జాతినైమ్యాలు, మతనైమ్యాలు లేకుండా మానవత్వమునే ప్రధానాంశముగా భావించి అన్ని పక్షములవారును ప్రవర్తించినట్లయితే యీ పాలస్తీనా సమస్య పరిష్కారం కాగలదు.

పాలస్తీనా విషయములో ఇంగ్లాండు అమెరికాలు జాయింటు ఆధిపత్యం ఏర్పాటు చేయుటంవల్ల బ్రిటిషువారు ప్రాకృతపద్ధతికి కొత్తపద్ధతిని అవలంబించి చెప్పదలచినట్లు కనుపడుచున్నది. ప్రజలు ప్రతినిధులు అనుకొనుచు ప్రతినిధులు గల కమిటీ ఒకటి ఆధిపత్యం వహించగలరు. ఈ ఆధికార సంఘములో ఎవరు ఉండవలెనో వీరు ఇంకా నిర్ణయం కాలేదు.

పాలస్తీనాను యూదీయ రాజ్యం చేయము

పాలస్తీనా రాజ్యములో యూదులకు నివాసస్థానమును ఏర్పాటుచేయవలెననియే బ్రిటిష్‌వారి కోరిక. గాని ని యూదుల రాజ్యంగాచేయడం బ్రిటిష్‌వారి కోరిక కాదు. ఇదివరలో పాలస్తీను ప్రకటనలో కొన్ని మరతు పద్ధతులు ప్రకటింపబడెను. కాని, అది ఉభయపక్షసమానాంగీకారముతో చేయబడిన ప్రకటనకాదు. ఆనాడే అరబ్బులతోకూడా సంప్రతించి, దీర్ఘకాలమునకు అక్కరకు వచ్చేటట్లుగా ఒకపథకమును బ్రిటిషుగవర్నమెంటున్నూ అమెరికను గవర్నమెంటున్నూ నిర్ణయించి యుండిన యెడల ఇప్పుడు వచ్చిన యీ చిక్కులు కలిగేవి కావు. ఒక్క పక్షమువారే తమ యిష్టానుసారంగా నిర్ణయించిన మరతులు గల్గినట్టి ఆనాటి పాలస్తీను ప్రకటనను యిప్పుడు వదులుకోవాలి. అరబ్బులను యూదులను సమావేశపరచి సభ చెయ్యాలి. గత 12 వారాల నుండియు అరబ్బుల ప్రతినిధులతో సంప్రతింపులను జరిపినందువల్ల అరబ్బుల నాయకులు సరుసులే యని విదితమగుచున్నది. అయితే ప్రపంచంలో చెల్లాచెదరైయున్న యూదుల కంచరకున్నూ పాలస్తీను దేశ మొక్కటే శరణ్యంగా చూపించబడునన్నే భావము అరబ్బులకు కలుగకుండా చేయవలసియున్నది. అరబ్బుల కోరికలను కేవలం నిర్లక్ష్యంగా చూచి తృణీకరించి ఆణగద్రొక్కివేయడం చాలాగొప్పతప్పు.

యూదుల ఉత్తరగతి

అయిరోపాఖండంలోని అనేకదేశాల పురోభివృద్ధికి యూదుల తోడ్పడగలరు. అయిరోపాలోని ఏదేశంలో నైనప్పటికీ యూదులను లేకుండా తొలగించవలెననే మాట బ్రిటిష్ గవర్నమెంటువారు ఆమోదింపజాలరు.

గడచిన సంగ్రామాలలో యూదులలో అనేకశాస్త్రవేత్తలు ప్రవీణులు మిత్రరాజ్యాలవారికి తోడ్పడి సహాయంచేశారు. అట్టి యూదులను హిట్లరు తన జర్మనీలో నుండి తరిమివేయడంవల్లనే ఆయూదులు మిత్రరాజ్యాలవారికి సహాయము చేశారు. కనుక హిట్లరుచేసినపని మిత్రరాజ్యాలవారికి లాభించింది. ఆయూదులలో చాలామంది తమ బుద్ధిసామర్థ్యమును ఇంగ్లండుకు అమెరికాకు అక్కరకు వచ్చేటట్లుగా వినియోగించారు.

కాని, యూదులు తమ స్వజాతీయ వ్యక్తిత్వమును ప్రధాన విషయంగా భావించి ఒకవిభిన్నమైన స్వజాత్యహంకారమును వృద్ధిచేసి కొనుటకూడా తట్టస్థింపవచ్చును.

జర్మనీనుంచి, ఆస్ట్రియానుంచి తరిమివేయబడిన ఎంతమంది యూదులకు ఆవాసములను చూపించవలసి యున్నదో ఇంకా సరియైన అంచనా లెక్కలు తేయరుకావలసి యున్నవి.

అరబ్బుల కష్టనిష్ఠురములను యూదుల కష్టనిష్ఠురములను విని విచారించుటకై ఒక కమిటీ నియమింపబడును. కాని, ఏపక్షం వారైనప్పటికీ దౌర్జన్య బలప్రక్రమము చూపించి తమ కోరికలను సాధించగలమని మాత్రము భ్రమించకూడదు. అటువంటి దౌర్జన్యధిక్కారములకుమాత్రము బ్రిటిషువారు భయపడి లొంగిపోరు. ప్రపంచంలో ఎక్కడైనా సరే బ్రిటిషువారు అట్టి ధిక్కారములకు లొంగరు.

పాలస్తీనా వ్యవహారం: భారతదేశ మహమ్మదీయ కలవరం

పాలస్తీనా వ్యవహారములయందు భారతదేశములోని మహమ్మదీయులెక్కువ శ్రద్ధవహించి ఆందోళన చేయుచున్నారు. వ్యవహార విషయములన్నియు వారికి సమగ్రంగా బోధపడినవో లేదో నాకు తెలియదు. ఆ వ్యవహార సమస్యలను జాగ్రత్తగా పరిష్కరించవలసి యున్నది. లేనియెడల మతసంబంధమైన ఆవేశములు చెలరేగి లేనిపోని చిక్కులు కొన్ని సంభవించగలవు.

అయిరోపాఖండంలో జాతి నైమ్యములుండరాదు. పాలస్తీనాలోకూడా జాతి నైమ్యములు వుండకూడదు.

అట్లీ ఆత్మస్తుతి

(1-వ పేజీ తరువాయి)

మూలమూలలా మన్వతప్పదు. గోడలు, కొండలు, సముద్రాలు ఇవేవీ అడ్డమనిపించవు. భయంకరమైన ఆటంబాంబువచ్చింది. కనుకనే నాగరికత నిలవాలంటేను, అన్నిదేశాల జనసామాన్యమూ భద్రంగా ఉండాలంటేను లోకజాతులన్నిటితో మనం ఎలా కలిసి మెలగాలో ఇపుడు మీ అధ్యక్షుడు ట్రూమన్‌తో చర్చించవచ్చాను. ఎప్పుడూ మనం యుద్ధాలుయుద్ధాలంటూ నివారణోపాయాలనే బదులు శాంతి ప్రతిష్ఠాపనకు చక్కనిమార్గ మేదో చూడాలి.

"ఆంధ్రపత్రిక" నిధి

ఇంతవరకూ వసూళ్లు-- రు. 19,477-8-6

తుపానుబాధితులకు సహాయము చేయండి

గుంటూరు, కృష్ణా, ఉభయగోదావరి విశాఖపట్నం జిల్లాలు తుపానువలన నష్టపడినవి.
ప్రతివారూ తమ శక్తికొద్దీ వెంటనే సహాయము చేయాలి.
తుపానుబాధితుల సహాయనిధిని 'ఆంధ్రపత్రిక' ఏర్పరచినది.
ఈ నిధివచ్చిన మొత్తములు కేంద్రసంఘమునకు పంపబడును.

విరాళములు పంపువారు "తుపాను బాధితుల సహాయనిధి" అని ఆంధ్రపత్రిక కార్యాలయం, తంబుచెట్టివీధి మద్రాసుకు మనియార్డరుద్వారాగాని చెక్కుద్వారాగాని పంపవచ్చును.

నవంబరు 14 వ తేదీ వచ్చిన మొత్తములు:

ఇంజనీరింగు కాలేజి విద్యార్థులు	600- 0-0
13-11-45 మణియార్డర్లు వసూళ్లు	350-12-0
12-11-45 తారీఖున మణియార్డర్ల మొత్తం	202-9-6
శ్రీ. నేతి సుబ్రహ్మణ్యంగారు, అడ్వొకేటు మైలాపూరు.	50-0-0
శ్రీ లింగాల వెంకటరంగారెడ్డిగారు, లింగాలగనపురము	50-0-0
చీమలవాగుపల్లె గ్రామకాంగ్రెసు కమ్యునిస్టుసంఘమువారు కలిసి తిప్పారెడ్డిపల్లె బహిరంగసభలో వసూలు మొత్తం	26-8 0
శ్రీ వెంకటేశ్వర అండ్ కో., ధర్మవరము	25-0-0
మొత్తం రు.	1304-13-0
కేంద్రసంఘకార్యదర్శి సూచనలననుసరించి జిల్లాసంఘాలకుపంపినది	15800 -0-0
మావద్ద నిలవఉన్న మొత్తం	2872-11-6
మొత్తం రు.	19,477-8-6

12, 13 వ తేదీలలో వచ్చిన మణియార్డర్ల మొత్తం వివరాలు రేపు ప్రకటించెదము.

ఆట్లీ అమెరికా సంయుక్త రాజ్యపు యుద్ధకృషిని, బ్రిటన్‌కుచేసినసహాయాన్ని చాలా మెచ్చుకొని కృతజ్ఞత తెలిపాడు. ఐక్యజాతుల సంస్థాపనను శాంతిమయంగా చేసి సమస్త ప్రజలనూ ప్రతిభవింపజేయగలందులకే ఉభయదేశాల సాహచర్యమూ ఏకమత్యమూ కావాలన్నాడు.

యుద్ధంచేసిన జాతులన్నిటితోబాటు అమెరికా జవసత్వంపొందినదని తెలుపుతూ, అమెరికాకు నగరవాసం, గృహవాసం కలుగలేదన్నాడు. ఇళ్లులేక తిరిగే జనక్షోభలేదు. ప్రాచీనవస్తుసముదాయం చెక్కుచెదరలేదు. అయినా యుద్ధమెంత పాడుపిచ్చదో అమెరికా గ్రహించిందన్నాడు.

తాను నాయకుడైన లేబర్ పార్టిని గురించి చెప్పుతూ వివిధ దేశాలవారు పరస్పరం తెలుసుకోవాలన్నారు. తాను నలభయ్యేండ్ల క్రితము లేబర్ పార్టీలో చేరియానాడు ప్రధాన మంత్రియైన విధం చెప్పాడు. తోటివారల స్వేచ్ఛకు భంగం లేకుండా వ్యక్తికి స్వేచ్ఛ ఉండాలనేది తమ విశ్వాసమన్నాడు.

వర్తక వ్యాపారాలవలన తమ దేశప్రజల జీవన ప్రమాణాన్ని హెచ్చించాలనీ సంపన్నులైన ఖాతాదార్లు అవసరమనీ చెబుతూ ప్రపంచమంతటా తమవంటి పారిశ్రామికజాతులు చేయవలసింది చాలా ఉందన్నాడు. సామాన్య జీవనప్రమాణం హెచ్చించవలసి ఉన్నదన్నాడు. ఆవిధంగా బోలెడంత అవకాశం ఉన్నపుడు మనకూ మనకూ స్పర్ధ లెందుకన్నాడు.

సంపత్తి సమ్యతఉంటే శాంతిప్రతిష్ఠ అవుతుంది. పుష్కలసంపత్తి ఉండగా కలిసి ఉపయోగించుకోవాలి గాని కీచులాట ఎందుకని ఆట్లీ ప్రశ్నించాడు.

మనలక్ష్యం ఏకపద్ధతిగాను, జైవిధ్యము, ఐకమత్యము మనలక్ష్యము కనుక సహనం చూపాలి. పరస్పరం గ్రహించుకోవాలి. భిన్నస్థితులను గూర్చి తెలుసుకోవాలి. చక్కని నగరంలాగా అంతకట్టకిగానూ లోకవ్యవస్థ ఉండాలి.

మా సామ్రాజ్యంలో ఇతర జాతులకు దృష్టాంత ప్రాయమైన సంగతులున్నవి.

నీ వ్యవహారాలు నీవే చూచుకోవలసిందని ఇంత మహాయుద్ధం జరుగుచున్న సమయంలోనే భారతదేశానికి చెప్పి సంపూర్ణమైన స్వాధికారానికి వీలుచేశాము. ఇతర సామ్రాజ్య దేశాలలో ప్రజాస్వామ్య సిద్ధాంతాలను విస్తరింపజేసి ఎన్నిమిదో తొమ్మిదో రాజ్యాంగాలు నిబంధించాం. అవన్నీ అనుభవిస్తున్నవని బ్రిటిషుప్రధాని ఆట్లీ చివరకు స్వోత్కర్షగా ముక్తాయింపు చదివాడు.

సుభాష్ బోస్

1 వ పేజీ తరువాయి

ఈమె ఇపుడు రంగూన్ పట్నంలో ఉంటున్నది. బాంబు దగ్గమైన పాతపోలీసు కచ్చేరికి ఎదురుగా ఈమె దవాఖానా పెట్టింది. అది ఈగలు ముసురుకుంటూ కళకళలాడుగా ఉన్నది.

నేను చూడబోయేప్పటికి ఆమె లేదు. ఎక్కడికో వెళ్లింది. పసిపిల్లల నెత్తుకొని భారతస్త్రీలు ఆమెకై ఎదురుచూస్తున్నారు. ఆమెచేస్తున్న సాయానికి వారాసెలు పూజిస్తున్నారని తెలుస్తూనే ఉన్నది. వారామెను దేవతగా భావిస్తారు. ఒకనాడు ఆజాద్ హింద్ ఫౌజులోని ఝాన్సీరాణి పటాలపు మేజర్ లక్ష్మి ఇపుడు మామూలు సివిలియన్‌గా, నైవద్యం చేస్తూ స్వదేశానికి, స్వగృహానికి పోవాలని కుతూహలపడుచున్నది.

ఇంతలోనే ఆమెవచ్చింది. సుభాష్ చంద్రబోస్ తలబెట్టిన ఉద్యమంలో ఈమె కప్పటికీ గాఢమైన నమ్మకమున్నది. వయసారం ముప్పయేళ్లు నిండిన యీ వైద్యురాలు చకచకా అడుగులు వేసుకుంటూ రాగా, వేచి ఉన్న ఆ తల్లులందరికీ వికాసం వచ్చింది. ఆమె చిరునవ్వుకు అందరూ సంతోషించారు.

జూన్ 1న తాను బ్రిటిష్‌వారి బందీనైనపుడు సివిలియన్ కాంటీకీకులతో తన్నుంచి చక్కగా చూశారని ఈమె నాతో ప్రసంగవశాన చెప్పింది. సైన్యాధికార్లుకూడా జనసామాన్యులకు సైన్యోపచారం చేసింది. సైనికుల చికిత్సతో ఆమెకేమి ప్రసక్తిలేదు.

నిన్నిలా చక్కగా మాచారుకదా బ్రిటిష్‌వారంటే ఏమూలన్నా కాస్త సదభిప్రాయం కలుగలేదా అని అడిగాను. లేదు, లేదు. వారు ఏనాటికీ కలుగరు అని ఆమె గాఢంగా అన్నది. నేనింకా ఆజాద్ హింద్ ఫౌజీ మనిషినే నన్నది.

బోసు చావువార్త నమ్ముతున్నావా అని అడిగాను. జీవించి ఉన్నాడనే అనుకుంటాను. భారతదేశానికి బోస్ ఎన్నడూ ద్రోహికాడు. ఆయన ఏంచేసినా దేశంకోసం చేశాడని యీమె ఖండితంగా చెప్పింది.

భారతసైనికులు బ్రిటిషువారిపక్షాన పోరాడారు కనుకనే ఆజాద్ హింద్ ఫౌజు సిపాయీలు వారితో పోరాడవలసి వచ్చింది. కాని వారికెవరూ కొంత సావకాశమిస్తూనే వచ్చారన్న దీర్ఘరూలు.

నయాఢిల్లీ లాల్‌ఖిల్లాలో జరుగుతున్న ఆజాద్ హింద్ ఫౌజు విచారణను గురించి అడ్గగా తానేమి చెప్పవున్నది. ఆవిచారణ వ్యాయమవుతుందా అని అడ్గగా వారు యుద్ధనుండనుకోల్లా అవుతారు? అట్లయితే నేనూ ఆలెక్కలోకే వస్తానన్నదీరవారి.

ఈమె 1940 లో భారతదేశం వదలి దేశంయాని రావాలని సింగపూరుకి జళ్ళి ఉండిపోయింది. అంతకుముందే మద్రాసులో వైద్యవృత్తి నారంభించింది. సింగపూరు పడిపోయి బోస్ ఉద్యమం వచ్చిన తర్వాత స్వచ్ఛందంగా ఆజాద్ హింద్ ఫౌజులో చేరినన్నది. 1944 లో ఝాన్సీరాణి రెజిమెంటుతో బర్మా వెళ్ళింది. ఇపుడు స్వదేశం తిరిగిపోవాలని తహతహలాడుతున్నది. బర్మాలో ఉండిపోయిన భారతీయులు, స్వదేశం తిరిగిపోవటానికి ఈమె సాయపడుచున్నది. తానెప్పుడు పోగలుగుతుందో ఆమెకు తెలియదు.

వైద్యకళాశాల
అనంతపురంలో ముందు అవసరం

ఏలూరు, నవం 13: మధ్యలో వైద్యకళాశాల స్థాపనగూర్చి ప్రశ్నించగా డా॥ సర్ సి. ఆర్. రెడ్డిగారు, ఆంధ్ర విశ్వవిద్యాలయాధిపతి మదరాసు ప్రభుత్వం వారు ముందుగా అనంతపురంలో వైద్యకళాశాల స్థాపించవలసిన అవసరం గలదనిరి. అనంతపురం మంచి తీర్థోష్ణస్థితిగల వూరు. పడమటి తీరంనుండి ఎక్కువమంది వైద్యవిద్యార్థులు వస్తున్నారు. కనుక, యింకా కాలేజులూ ముందుగా స్థాపించినా బాగుండును. రాష్ట్రంలో మరి మూడు మెడికలు కాలేజీలు అనంతపురం, కాలికటు, మధురలందు స్థాపించుట కవకాశం గలదు. యుద్ధానంతర నిర్మాణానికి ప్రభుత్వంవారివద్ద చాల ధనముంది. కనుక, యీ మూడు కాలేజీలు ఆలస్యంకాకుండా స్థాపించాలని సర్ రెడ్డిగారన్నారు.

సర్ రెడ్డిగారు విశాఖపట్నం జిల్లువన్నారు. ఇకముం దక్కడనేవుంటారు

నోటీసులు

ఉత్తర విశాఖపట్నము జిల్లాలో వుండుకున్న శ్రీకాకుళం కో-ఆపరేటివు సెంట్రల్ బ్యాంకులో కాలపరిమితి గల డిపాజిట్లు (Fixed Deposits) పైన వడ్డీ సాలుకు 8½% చొప్పున యివ్వడమగును. వడ్డీ ఆరునెలల కొకసారి యివ్వడమగును.

కవిరాయుని వేంకటగోపాలము,
కార్యదర్శి.

బెంగాల్ నాగపూర్ రైల్వే

బ్రేయింగులలో పైతరగతుల బర్తు రిజర్వేషను.

పైతరగతుల బర్తు రిజర్వేషనుకొరకు ముందుగా టిక్కెట్లు కొని, వాటిని వుపయోగింపని సందర్భములో, అట్టి టిక్కెట్టు తాలూకు డబ్బు వాపసు, సదరు టిక్కెట్లు వర్తించు రైలుబండ్లు బయలుదేరిన తరువాత రెండుగంటల లోగా, టిక్కెట్లు కొన్న చోట, స్టేషనులో గాని, లేదా ఎన్. బి. రైల్వే సిటీ బుకింగు ఆఫీసు, కలకత్తా (యెన్ ప్లనేడ్ మాన్షన్స్) లో గాని, టిక్కెట్లు వాపసు చేసినయెడల, టిక్కెటు ఖరీదులో 10% మినహాయించుకొని మిగతా సొమ్ము తిరిగి యిచ్చివేయబడును.

పైన తెలిపిన గడువు దాటిన సందర్భములో, సొమ్ము వాపసుకు దరఖాస్తులు, కలకత్తా, కిద్దర్‌పూర్, బి. ఎన్. రైల్వే హౌసులోని సూపరింటెండెంటు, రేట్సు అండ్ రెవెన్యూ మెంటు (శీఘండ్సు) వారికి పంపుకొనవలెను.

కమర్షియల్ ట్రాఫిక్ మేనేజరు.

మీ హార్లిక్సును ఎక్కువ డబ్బు ఇవ్వకుండు

DRUG PRICE CONTROL

భారత దేశమునం దంతటను ప్రభుత్వము వారిచే విధింపబడిన హార్లిక్స్ యొక్క చిల్లరగా అమ్ము గరిష్టధర సిసా ఒక్కంటికి రూ. 3·6·0 దానికన్న ఎక్కువ ఇవ్వకుండు



ప్రజాక్షేమమునకై పార్లిక్సు లిమిటెడ్ వారిచే ప్రకటింపబడినది.

Copyright: Horlicks Ltd. JW(E)216

"బ్రిటన్ భాగ్యమే భారతదేశ దారిద్ర్యం"

మద్రాసులో డా॥ పట్టాభిగారి ఎన్నికల ప్రచారం

'స్వాతంత్ర్యపోరాటం సాగించడానికే కాంగ్రెస్ అభ్యర్థులు'

చెన్నపురి, నవం 14: "మీ దరిదాపులూ కాపాడుకోవలసినయీ ఏకకాలంలో సేవిస్తినయి, అంటూల్లు మీరు అనుకున్నంతగా ఎన్నికల్లో సొల్లాలా పక్షపాతమున్నూ. కాని ఓటర్లలో పనిచేయు మీస్పందనమొకటి కొంగగీట్లు పనియంగా మీ కెక్కికొన్నదనిపించవచ్చు. మీరు ఇంజనీరింగు వాళ్లు. మేము బ్రేకులవాళ్లంటిన్నాళ్లం. ఇంజను ఎంతసేపూ ముందుకు పరుగెత్తగా మనకే మాటుకుంటుంది. మనబండి సరిగా నడవాలంటే మీ ఉత్సాహం, మీ ఉద్వేగం, నా ఆలోచన, సరిణతి, అవసరం. మీరూ మేమూకలసి మన స్వరాజ్యం రైలు నులక్ష్యానికి చేర్చాలి" అని డా॥ పట్టాభి సీతారామయ్యగారు గింజి ఇంజనీరింగు కాలేజీలో నూట్లాడుమో చెప్పారు.

బ్రిటిషువారు కలకత్తా, మదరాసు బొంబాయిలలో విశ్వవిద్యాలయాలనే పట్టి కోటల కట్టుకొని, సప్తప్రాకారాలా లేర్పరచుకొని సుస్థిరంగా కూర్చున్నారు. మన మీ సప్తప్రాకారాలను ధ్వంసంచి ఈ కోటల పడగొట్టి పునరుద్ధరణ నెయ్యాలి. మీనాక్షి దేవాలయం, పేలూరు దేవరం మున్నగు ఆలయాలను సృష్టించిన శిల్పుల నాశనం చేసి, నవక అనే పేరున అసహ్యమైన శిల్పాల సృష్టించారు. మనవిద్యల, శాస్త్రాల రూపుమాపి ఆంగ్ల దేవీ ఉపాసన నేర్పారు. మన నాణాలను నిర్మూలించి, స్టర్లింగ్ లోనే కొనే స్టర్లింగులోనే అమ్మాలన్నారు. ప్రాచ్యభాషలూ ఉన్న సహకార భావాన్ని చంపి అప్రాచ్యుల పోటీ భావాన్ని నెలకొల్పారు. గాయింటు కుటుంబాలను చంపి వ్యక్తికొంతమను పెచ్చి రిల్లచేశారు. గ్రామపరిశ్రమను పెల్లగించి పాశ్చాత్యయంత్రాలను తెచ్చిపెట్టారు. దేశంలో ఉత్పత్తి దేశంలో గాకుండా ఈ దేశంనుంచి సరుకులు ఎసుమగులు చేసుకొని మన నెత్తిన వాళ్ల సరుకులు దిగుమతి పెట్టారు. గ్రామాలను నాడుచేసి పట్నాలను ప్రోత్సహించారు. మనము— మేమూ అనే విశాలవలయాన్ని కుంచించి 'నేనూ-నాది' అనే భావాన్ని పురికొల్పారు. "బ్రిటిషు-శిల్పర్" ధనికవర్గాన్ని నొక దాన్ని సృష్టించారు. ఇల్లా సర్వ విధాలా మన్ని జయించారు. ఇంత అధర్మ ప్రభుత్వం అక్రమ ప్రభుత్వం మరోచోట లేదనిపించారు. దీన్ని అంతం చెయ్యటం మన విధ్యుక్తధర్మం (హర్షం).

ఇప్పుడు మన దేశంలో బ్రిటిషుపక్షం, కాంగ్రెసు పక్షమూ రెండే పక్షాలున్నయి. మిగతా పార్టీలు గోడమీద పిల్లుల్లా కూర్చున్నవి. ఎటు పాలకుండా ఒరిగితే అటు దూకుతయి. ఈ పార్టీలకు మనం మంచి సుణపాఠం చెప్పాలి. మనమంతా ఒక్కని వలె, ఒక్కటే విశ్వాసంతో, ఒకే శరీరంతో, ఒకే మనస్సుతో, ఒకే నాయకుని క్రింద ఘన స్వరాజ్యాన్ని సంపాదించుకోవాలి (హర్షం).

తుపాను నిధికి విద్యార్థుల తరపు శ్రీ గోపాలశాస్త్రిగారు రూ. 600 ఇచ్చారు.

"స్వతంత్ర పోరాటం సాగించటానికే అభ్యర్థులు"

డా॥ పట్టాభి వ్యాఖ్యానం

చెన్నపురి, నవంబరు 14: "అంత్య పోరాటానికి అనుగుణంగా ఉండేట్టుగానే ఈ ఎన్నికలూ, పదవులూ వినియోగపడాలని కోరుకున్నాను. అందులనే ఈ దేశంలో ఎన్నికలూ ఇతర దేశంలోని ఎన్నికలకూ బోలెడంత వ్యత్యాసం ఉంది. వాళ్లు అంతా సమర్థులూ, ఉత్తములూ అయినవారినే నిర్ణయిస్తారు" మనకు స్వరాజ్యం వచ్చేదాకా నుంచోమంటే నుంచుని కూర్చోమంటే కూర్చునే శిష్యులనూ, జెయిలుకు పొమ్మంటే పోతేవాళ్లనే పెడుతున్నాము. దేశంకోసం జాతికోసం ఆత్మార్పణం చేసేవారినే పార్టీ అంటే భక్తి విశ్వాసాలు కలవారినే నిలుపుకున్నాం. అట్టిఆమె శ్రీమతి అమ్ముస్వామినాథన్"అని డా॥ పట్టాభి సీతారామయ్యగారు నిన్నటి సాయంత్రం ఆంధ్రకాంగ్రెసు యాజమాన్యాన్ని పైలాపురి రసపట్టోలులో శ్రీ కృష్ణమన్నాటి గాపోదరరావుగారి అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో మాట్లాడుతూ చెప్పారు. శ్రీపట్టా రాఘవాచారిగారు స్వాగతం చెప్పాడు.

డా॥ తిరుమలరావుగారు అట్టే తిన్నగా కర్రింపకపోతే చర్చిలకు గట్టినగడే పడుతుందనీ, మరమింకొక మహాత్మునికి సన్నద్ధులం కావాలనీ చెప్పారు.

శ్రీ గోపాలరెడ్డిగారు 1942 లో కాంగ్రెసు చేసిన పోరాటం న్యాయమైంది, కాదో ప్రజాభిప్రాయం వల్లనే నిర్ణయించటానికి ప్రజలకు ఇప్పుడు అవకాశం వచ్చిందనీ, కాంగ్రెసు అభ్యర్థికి ఇచ్చిన ఓటు ఆమోదించిన ప్రజలు వాళ్ళ విధానానికి ఇచ్చిన ఓటనీ ఉపన్యసించారు.

శ్రీ కడిదేశి వెంకటరావుగారు ఈ ఎన్నికల్లో స్వరాజ్య పోరాటాన్ని మరవరాదనీ, గెలవాలో కాంగ్రెసు మంత్రివర్గాలు చిన్నచిన్న సంఘ సంస్కరణలకు ప్రాధాన్యమిచ్చి స్వరాజ్యపోరాటాన్ని మరచిపోయాయనీ ఇచటఫో మళ్లీ యీ తప్పు నెయ్యరాదనీ చెప్పారు.

శ్రీమతి అమ్ముస్వామినాథన్, సుసర్ల సూర్యప్రకాశంగారలు మాట్లాడాక సభ ముగిసింది.

భూకంపం వచ్చిపోయినట్లు ఉంది

డా॥ పట్టాభిగారు ఇల్లా చెప్పారు:

బీహారులో భూకంపం వచ్చిపోయాక కొంపలు ఎల్లా ఒరిగి శిథిలమైపోయాయో అప్పుడు ఇండియా స్థితీ అల్లాగేదిగా ఉంది. ఆ ఒరిగి, వంకరగాఉన్న కొంపను పూర్తిగా బ్రిటిషువాడు మనకు వప్పజెప్పనంటున్నాడు. (వినండి వినండి) తలలేని మొండాలను మనకు వప్పగిస్తానంటున్నాడు. ఈ శవాలు మనకెందుకు. గద్దలకూ, రాబందులకూ ఎందుకు వదంరాదని మీరనవచ్చు. వచ్చే పోరాటానికి సిద్ధంగావటానికే మనమీ ఎన్నికల యుద్ధంలోకివచ్చాము. ఈ దఫాయుద్ధం రాజ్యాంగ నిర్మాణసభ నగర రావచ్చు. ఎల్లా వస్తుందో ఏవిధంగా వస్తుందో చెప్పలేము. బ్రిటిషువాడి రైలు, వాడిజెండా, వాడి సిగ్నల్సు, వాడిగార్డులు ఉన్నట్టుగా మనవిగా, ప్రతిగా మనరైలూ, మనస్టేషన్లూ, మన సిగ్నల్సూ, మనజెండాలూ, మన రెబిగ్రాపులూ, మన ఉద్యోగులనూ సిద్ధం చేసుకుంటున్నాం. ఒకేనాయకత్వం ఒకే జెండా ఒకే శిక్షణ ఇదే మన నినాదం (హర్షం)

"అమ్ముస్వామినాథన్‌కే మీ ఓటు

చెన్నపురి, నవంబరు 14: "మనకు నిర్మాణాస్త్రం, నిర్మూలాస్త్రం రెండూ మనచేతుల్లో ఉన్నయి. రెండింటి ప్రయోగానికీ మనం సిద్ధంగా ఉండాలి. ఇది శాంతికాలం. సమరకాలానికి శాంతికాలంలో తయారుకావాలి. అందుకే నిర్మాణ కార్యక్రమమూ, శాసనసభా కార్యక్రమమూ, పోరాటంలోనూ, శాంతికాలంలోనూ కాంగ్రెసు పెంటనుండే శ్రీమతి అమ్ముస్వామినాథన్ గారికే మీ ఓటునివ్వండి" అని డా॥ పట్టాభిసీతారామయ్యగారు చింతాద్రిపేటసభలో మాట్లాడుతూ చెప్పారు.

శ్రీ సురేశవైద్యగారు మన స్వరాజ్యం వచ్చేసరికి బ్రిటనూ, అమెరికా ఒకటే అవుతాయనీ ఎన్నికల సంబరంలో స్వతంత్ర సమరం మాటు మరువరాదనీ చెప్పారు.

మరికొందరు మాట్లాడాక సభ ముగిసింది.

దాస్యపాశాలు తెంచండి

చెన్నపురి, నవంబరు 14:

"బ్రిటిషువాడిని మూటాముల్లెతోసహా ఈ దేశంనుంచి బండెక్కించెయ్యాలి. 150ఏండ్లుగావాళ్లు చేసిన అకార్యాలతో వాళ్లంతదద్దమ్మ ప్రభుత్వం మరొకటిలేదని వ్యక్తమైంది. ఇది ఇంతటితో అంతం కావలసిందే. మీ ఓటుతో మీ మంత్రులను మీరు ఎన్నుకోవలసిందే"

అని డా॥ పట్టాభిసీతారామయ్యపంతులుగారు గుజరాతీ యువకమండలి సమక్షాన్ని ప్రబోధిస్తూ చెప్పారు. స్వాగత సత్కారాంతరం శ్రీమతి అమ్ముస్వామినాథన్ గారు యువకులూ, పెద్దలూ అందరూ కాంగ్రెసు అభ్యర్థులకు లోపాయికారీగా సహకరించవలసిన అగత్యాన్ని చెప్పారు. సి ఆర్. పట్టాభిరామన్ గారు అధ్యక్షత వహించారు. డాక్టరుగారు గంటన్నరపైగా గంభీర ప్రసంగంచేస్తూ ఇల్లా చెప్పారు:

ప్రభుత్వమంటే ఎక్కడుంది?

"కాంగ్రెసులో చేరేవారంతా కాంగ్రెసు అభిమానమేగాకుండా కాంగ్రెసు భక్తిని అలవరచుకొని, కాంగ్రెసు కార్యక్రమాన్ని అనుసరించాలి. (హర్షం) కాంగ్రెసుకు ఓటు నివ్వడం పాపమేలుకే. ఓటు అంటే ఏమిటి? ఓటు అంటే జాతీయతకు ఎటు నుండుకోంగో నిర్ణయించే సాధనకే. ప్రజాస్వామ్యాధికార ప్రాబల్యానికి ఋజువు ప్రభుత్వం అంటే ఎక్కడ ఉంది? అది ఏ ఉద్యోగిలోను దాక్కోలేదు. సెక్రటేరియట్‌లో కూర్చోలేదు. యూనియన్ బోర్డులో ఎగరటంలేదు. పోటిమీద ఈవారు యూనియన్ బోర్డులో ఎగిరినే రేపు మన త్రివర్ణపతాకం ఎగరవచ్చు (హర్షం) పోలీసులో నూ, సివర్నర్లదగ్గరనూ అంతా కన్నారేదు. ప్రజల్లో వాళ్లు ఉద్యోగాలయినప్పుడు? వాళ్లు సామాన్య మోసుకుపోవడానికి వాళ్లే సిద్ధం కావాలి. (నవ్వు) ప్రతి ఒక్క ఓటరుకు ఉన్న ఓటులోనే ప్రజాధికారం, ప్రభుత్వం అంతర్గతమై ఉన్నవి. మీరు ఓట్లు ఇచ్చి ఎన్నుకున్న ప్రతినిధులనుంచే మీకు మంత్రులు వస్తారు. జగన్నాథుడి రథం పోతూ ఉంటే నువ్వు ఒక నెయ్యి వేస్తావు. నీలాంటివాళ్లు నుగురూ చెయ్యి వేస్తే రథం కదలి పాగిపోతుంది. కాని అంతా లాగరు. నువ్వు వేసే ఓటు వల్లే రాష్ట్రప్రభుత్వ రథమూ, కేంద్రప్రభుత్వ రథమూ కదలిపోతవి. మీ ఇష్టప్రకారం, మీనిర్ణయం ప్రకారం వాళ్లు రథపు సగ్గాలు పుచ్చుకుంటారు. చెయ్యి ఓట్లు ఒకడికివచ్చి నెయ్యినొక్క ఓటు మరొకడికివస్తే రెండోవాడే గెలుస్తాడు. అంటే ఒక్క ఓటు ఎంత విలువైందో అర్థంచేసుకోండి.

ఓటు బలం

నాఓటు పనికిపోతే చేసేది ఏమీ లేదని ఎవడేమంటుకు వాడు నిర్లక్ష్యం చెయ్యరాదు. ఎవరి మటుకువారు స్వకార్యంగా, కాంగ్రెసు అభ్యర్థికివచ్చి ఓటునివ్వాలి. ప్రతిఓటూ అత్యంత విలువైందే. జమీందారుఓటుకు ఎంత విలువఉంటుందో, మంగలివాడు ఓటుకూ అంతే విలువ. (నవ్వు) నేనీమాట అన్నందుకే నెనకటికో జమీందారు నాకు ముగురు ఓటు నిస్తానన్నవాడు తర్వాత ఎగేశాడు. (నవ్వు) మీఓటు బలంలేదే ఎంతటి మేధావియయినా, ఎంతటి మహామహుడైనా మంత్రికాలేడు. మీకు ఓటు హక్కుండాలి. మీఓటు ఒక అభ్యర్థికి వెయ్యాలి. ఆ అభ్యర్థులు తమ ఓట్లువేస్తేనే మంత్రులు వస్తున్నారు. అంటే మంత్రుల చేసే అధికారం మీ ఓటుకుంది. మంత్రుల కంట్రోలు చేసే అధికారం మీకు వుంది. మీ ఇష్టం వచ్చినట్లు నడిచే, మీకు బాధ్యులుగా ఉండేవారిని పంపే అధికారం మీకు వుంది.

దాస్యపాశాలు తెంచండి

బ్రిటిషువాళ్లు కేంద్రంలో అధికారం ఇవ్వకుండా రాష్ట్రాల్లోమటుకు తలలేని మొండెంలాగ నామకేవాస్తే అధికారం ఇస్తామంటున్నారు. నిరోజక వర్గాల్లో వాయుస్తంభన, జలస్తంభన, ఓటుస్తంభన గూడా చేశారు. (నవ్వు) ఎంత మంచి క్రయిస్తవుడైనా సామాన్య నిరోజక వర్గానికి నుంచోటానికి లేదు. ఎంత ఉత్తమ ముస్లిమైనా సామాన్య నిరోజకవర్గానికి నుంచోటానికి లేదు. ఇంగ్లీషు విద్య, ఇంగ్లీషు పరీక్షలు, ఇంగ్లీషు కోర్టులు, ఇంగ్లీషు పెన్షనులూ మప్పించి, ఆదాస్యంలో ఓలలాడేటం అంటే ఒకమోజు కలిగించాడు. 24 గంటల్లో లండను ప్రయాణం పైకు అవుతూ ఉండగా, 50 ఏళ్ల క్రితం లండనువారు విధ్వంచిన విద్యా సూత్రాలు మన విశ్వకళాపరిషత్తులు మహాప్రసాదంగా స్వీకరిస్తున్నవి. 15 ఏళ్ల క్రితం పుట్టిన యంత్రాలనే మనకు కట్టిబెట్టి వాడి వర్తకం వాడు యథేచ్ఛగా సాగించుకుంటూనంటాడు. నీకు నలుగురు కొడుకులుంటే ఒకకొడుక్కు చదువు చెప్పించటానికీ, మరొకొడుక్కు వైద్యం చేయించటానికీ, మూడోకొడుకూ నాల్గోకొడుకూ తానుబోసులు కావాలంటాడు. (నవ్వు) మన్ని అన్నివిధాలా ఆంగ్లమానస పుత్రులుగా తయారుచేశాడు.

క్రిప్సు-వేవెల్ భాగోతాలు

వైస్రాయి నీళ్లోమీద క్రిప్సు రాయబారం భగ్నమైంది. అకారణంగా వీటో ఉపయోగించనని వేవెల్ అన్నాడు. అంటే ఇంతవరకూ అకారణంగా ఉపయోగిస్తున్నట్లే గా (నవ్వు) సంస్థానాలమాట ఆయన ఆకస్మికంగా వదలెయ్యగా ఈయన 'సంస్థానప్రతినిధులకు' రాజ్యాంగ నిర్మాణ సభలో ప్రాతినిధ్యమున్నదన్నాడు. సంస్థాన ప్రతినిధులంటే సంస్థానాధీశులో, సంస్థాన ప్రజలో ఇదమిద్ధమని చెప్పాడుగాడు. అతను ఎన్నికయ్యాక రాజ్యాంగ నిర్మాణసభ వస్తుందని ఇండియాలో 'నెహ్రూ' ఇతను రాజ్యాంగ నిర్మాణ సభ క్రిప్సు ప్రతిపాదనలనుగూర్చి రాష్ట్రసభలలోలోచిస్తాయంటున్నాడు. అంతా వెర్రి వ్యవహారంగా కనిపిస్తోంది. మళ్లీ మూడో ప్రపంచయుద్ధం వచ్చేట్టు దట్టంగా మేఘాలు కమ్ముకువస్తున్నయి. ఏనాడు ఏమి జరుగుతుందో చెప్పలేము. కాంగ్రెసు శిక్షణ, కాంగ్రెసు భక్తినిలిగి, ఎప్పుడు బడితే అప్పుడు బయటికి రావడానికి సిద్ధంగా ఉన్నవాళ్లనే శాసనసభ్యులకి కాంగ్రెసు పంపుతోంది.

కాంగ్రెసు మంత్రుల బాధ్యత

మీ మంత్రులువస్తే మీరు చెప్పినట్లు వింటారు. విధానిలో పెత్తి ఉండాలంటే మీ స్థానికశాఖామంత్రితో చెబితే చీపురుపుచ్చుకు తగూవుతాడు (నవ్వు) అంటే చెప్పినట్లే ఏర్పాటు చేస్తాడు. లేదా మళ్లీ తప్పా మీ ఓటు ఇవ్వరని కేలు సు. కాంగ్రెసు మంత్రులువస్తే, ప్రతిఒక్కరికీ తిండి గుడ్డా, కొంపా వైద్యం, విద్యా ఉండేట్టు ప్రయత్నిస్తాడు. ప్రజల మొరల ఆలిస్తాడు. లేదా పెంకెగా సమాధానం చెబితే తలతిరిగిందని మీరే సమాధానం చెబుతారు. కనీసం పనిచెయ్యనివాడిదో మంచిమాట ఇంకామంచిగా చెప్పవచ్చుగా (నవ్వు) మీతేవాళ్, ప్రియవాక్, మధురవాక్, ఇవి శ్రీరామచంద్రుని లక్షణాలు. ఇవే కాంగ్రెసు మంత్రుల లక్షణాలు కావాలి. ప్రజలకూ, ప్రభుత్వానికి పరస్పర సహకార స్వభావాలు కలగాలి. మంత్రిఅయిన వాడికీ నమ్రతా నెమ్మదీ కలగాలి. ఉన్నత న్యాయస్థానాలు దౌత్యమందిరాలు గాగాక ముమ్మాటికీ సత్యశాలనా మందిరాలు కావాలి. జిల్లా కోర్టులు ధర్మశాలనా భవనాలు కావాలి. పంచాయతీలు వాస్తవ న్యాయపాలనాశ్రీగూలు కావాలి. నిరక్షరాస్యతనిర్మూలంకావాలి. గ్రామమనే పునాదిరాయిపై స్వరాజ్యమనే సుడిగోపురం నిర్మాణం కావాలి.

బ్రిటనో - ఇండియో!

చివరకు ఒకటేమాట. బ్రిటనుసౌభాగ్యశ్రీతో తులతూగాలంటే ఇండియా నశించిపోవాలి. ఇండియా సిరిసంపదలతో తేలియాడాలంటే బ్రిటను నాశనంకావాలి. అందుకు వాళ్లు ఒప్పుకోరు. మన్నిపట్టుకు వేళ్లాడుతూనే ఉంటారు. ప్రజాస్వామ్యం కోసం యుద్ధం చేశామన్నారు. తమనమ్మి తమకు సాయంచేసిన వారికే జావాలో నెత్తిన చేతులు పెడుతున్నారు. ఇంత అధర్మ ప్రభుత్వం, ఇంత అన్యాయ ప్రభుత్వం, ఇంత అవినీతిప్రభుత్వం మరొకటి ఉండబోదు. మనకి తూర్పున ఉదయిస్తే వాళ్లకు పడమర ఉదయిస్తాడు సూర్యుడు మనం సర్వేజనా స్సుఖినోభవంతు అంటే తాను తప్ప ఇతర సర్వేజనాః నాశభవంతు అంటాడువాడు. వాడికీ మనకి ఎక్కడా కలియదు. అందుకే 'క్విట్ ఇండియా' అన్నాం. అల్లా అన్నవారినే అభ్యర్థులుగా పెడుతున్నాం. ఇందుకు ఒకనాయకుడు, ఒక నినాదం, ఒకజెండా అన్నాం. మనప్రభుత్వం అనిభాజ్యం అన్నాం. మనదేశ మఖండమన్నాం. మన జాతి ఏకజాతి అన్నాం (దీర్ఘహర్షం).

ప్రశ్నోత్తరములు

సి. ఆర్. వివాదం ముగిసిందా అని ఒకరు అడిగారు అది తాము చర్చించటం సబబుకాదనీ, తాము ఆవివాదంలోకి రాలేదనీ ఆసంగతి రాజగోపాలాచారిగారినే అడగండన్నారు. నాయకులంతా అరెస్టు అయితే ప్రజలు ఏమి చెయ్యాలంటే నాయకులననుసరించాలనీ, అంత అవివేకమైన అరెస్టులు ప్రభుత్వం చెయ్యదనీ, అందుకు తగిన కారణంకూడా ఇప్పుడు కనిపించదనీ, 1942 లో అంటే ఉద్యమం ప్రారంభించే ముందు రాజీ చెడితే ఉద్యమం ప్రారంభిస్తామనే బెదరింపుతోనే భయపడి నాయకులను అరెస్టు చేశారనీ డాక్టరు గారు చెప్పారు.

వందేమాతరగీతంతో సభ ముగిసింది.

'సామ్రాజ్య సర్పానికి శిరచ్ఛేదం జరగాలి'

చెన్నపురి, నవంబరు 13: "ఈ ప్రభుత్వానికి నీతీ, జాతీ అనేదిలేదు. ఇంతకన్న చేతకానిదీ, అసమర్థమైనదీ ఉండదు. కాటు పూర్తిగా వెయ్యక పూర్వమే సామ్రాజ్య సర్ప శిరచ్ఛేదం చెయ్యాలి. అప్పుడు గాని స్వరాజ్యం రాదు."

అని డా॥ భోగరాజు పట్టాభిసీతారామయ్య పంతులుగారు నిన్న సాయంత్రం ఆంధ్ర కాంగ్రెసు యాజమాన్యాన కన్యకాపరమేశ్వరి సత్రంలో శ్రీమతి అమ్ముస్వామినాథన్ అభ్యర్థిత్వాన్ని బలపరచటానికి ఏర్పరిచిన బహిరంగసభలో కాంగ్రెసుకే ఓటు నిమ్మని ప్రబోధిస్తూ చెప్పారు. అధ్యక్షతి వహించిన వంకటాచలం చెట్టిగారూ, స్వాగతం చెప్పిన జగన్నాథదాసుగారలు 'క్విట్ ఇండియా' నినాదాన్ని క్రియలో పెట్టే అభ్యర్థులకే ఓటిట్టివ్వండని అర్థించారు.

డాక్టరుగారు ఇల్లా చెప్పారు:-మనం స్వరాజ్యం అనే గృహతారను దృష్టిలో ఉంచుకొని తోవనప్పనంతవరకూ తప్పులు చేసినా పర్వాలేదు. బ్రిటిషు ప్రభుత్వానికి ప్రతిదానికి ఎదురి నిర్మాణం కిట్టుబిట్టుగా నడుపుకుంటూ రావడం వల్లనే కాంగ్రెసుకు నేడింత ప్రతిష్ఠ కలిగింది. వాళ్లు కాకి అంటే మనం గద్దలు అన్నాం. వాళ్లు క్రిల్లుపెడితే, మనమూ శిబిరాలు పెట్టాం. వాళ్లు నైస్రాయినుంచి పై ఉత్తర్వులు అమలుజరిపిస్తే, మనం వాళ్లంటిరుగుంటే, మన సంస్థా నిర్మాణం కింగిరాంచి పైకిక్కిస్తాం. ఊరికే ఉపన్యాసాలు వెయ్యగలవారినే వరించక, త్యాగము, ధైర్యము, సాహసమూ ముప్పసుగుంపదగలిగి మనము ఎప్పుడు బయటకు రమ్మన్న అప్పుడు బయటకు రాగలవారినే అభ్యర్థులుగ వరించి శాసనసభలకు పంపుకున్నాం. వాళ్లు సెక్రటరీ ఆఫ్ స్టేటు ఎమెరీ అయితే మన సెక్రటరీ ఆఫ్ స్టేటు గాంధీ (నవ్వు). మన కట్టుబిట్టం చూసే మన గాంధీ ఏమన్నా వారికి హడలు పుడుతుంది.

"ఇన్నాళ్లూ మన దేశంలో ఉండి బ్రిటిషువాళ్లు, భూమి కొలుకుపుచ్చుకొని, 5 ఏళ్లు తీరిపోయాక, మళ్లీ తనకు కౌలు రాదనే నిర్లక్ష్యంతో రైతుగూమిని బీడుగావదిలినట్లుగానే మన దేశాన్ని తయారు చేశారు. ప్రతిజ్ఞాపాలనంకన్న ప్రతిజ్ఞాభంగానికి పేరుగాంచారు. క్రిప్సు వచ్చి కల్లబొల్లిమాటలు చెప్పి దొంగ వేషాలు వేసిపోగానూ. వేలెలో ముంగొక మాట చెప్పి, తర్వాత మాటతప్పారు. ఈ ప్రభుత్వానికి అంతిమకాలం దాపురించింది. మన గ్రామప్రజలు మలమలమాడ్చి వాళ్లు ఇంకా భాగ్యవంతులౌదామనుకుంటున్నారు. మనవాళ్లకు జీవితప్రమాణం హెచ్చుగా ఉండాలి. ప్రజాస్వామ్యం కావాలి. ఈ సామ్రాజ్య సర్పానికి సమాయుధులై పడగమీదకాళ్లెత్తే ఉద్యమాన్ని ప్రారంభిద్దాం. (హర్షం) మీరంతా బ్రిటిషువారు సృష్టించే కొత్తపార్టీలకుకూడా మోసపోకండి. శ్రీమతి అమ్ముస్వామినాథన్ గారికే మీ ఓటు నివ్వాలి (దీర్ఘహర్షం).

శ్రీమతి అమ్ముస్వామినాథన్ గారు ఓటర్లు కాంగ్రెసు అభ్యర్థికే ఓటు నిమ్మని తాను ప్రాధేయపడక, ఉత్తర్వు చేస్తున్నానని, ఏ వ్యక్తికో కాక, ఏ పక్షానికో ఓటు నిస్తున్నానే ప్రతి ఓటరూ ఆలోచించుకోవాలని, కాంగ్రెసుకే ఓటునిచ్చి, భారత స్వాతంత్ర్యాన్ని కోరే కాంగ్రెసు అంటనే దేశమంతా ఉన్నదని ఋజువు చెయ్యాలనీ చెప్పారు.

గౌ॥ తిరుమలరావు, బెజవాడ గోపాల రెడ్డి మున్నగువారలు మాట్లాడాక వందనాలతో సభ ముగిసింది.

శ్రీయుత బులుసు సాంబమూర్తిగారు తమజ్యేష్ఠ పత్రి చి॥ సౌ॥ భాగ్యవతి జేవిని, గుంటూరు న్యాయవాది ప్రముఖులగు శ్రీయుత వెన్నిశెట్ల చలపతిరావుకుమారుడు శ్రీయుత పి. త్రియంబకప్రసాదరావు గారికిఇచ్చి గుంటూరులో ఈ 7 వ వివాహము జరిపారు.

ఇండియా గవర్నమెంటు సప్లయి డిపార్టుమెంటు

కంట్రోలర్ ఆఫ్ సప్లయిస్ (డిస్పోజల్సు) ఆఫీసు, స్ట్రాండ్‌హౌస్, గ్రహంరోడ్, బెలార్డు యెస్టేటు, బొంబాయి.

టెండరు నోటీసు

దిగువ తెలిపినచోట్ల వున్నటువంటి ఆయా ఓడలను కొని తీసికొనిపోవుటకు టెండర్లు కోరబడుచున్నవి.

పేరు	స్థలము	టోనేజి
బ్రిగ్ మహాలక్ష్మి	మార్మాగోవా	268 65
బ్రిగ్ నరసింహస్వామి	కొచ్చిన్ (మలబార్)	272.18
బ్రిగ్ రాజలక్ష్మి	డిట్టో	259.17

ఓడల స్థితిని గురించి యేవిధమైన గ్యారంటీ లేకుండెయున్ను, కాంట్రాక్టు Con. 117 మరతులకు లోబడియున్నూ (ప్రతి, బొంబాయి క్వీన్సురోడు, గవర్నమెంటు ప్రింటింగు అండ్ స్టేషనరీ సూపరింటెండెంటువద్ద దొరకును) ఓడలు అమ్మబడును.

ఈ స్థలములవద్ద, యివి బొంబాయి స్టీం నావిగేషన్ కంపెనీ యేజంట్ల స్వాధీనములోవున్నవి. వారితో ముందుగా యేర్పాటు చేసికొని యీ ఓడలను తనిఖీ చూచుకొనవచ్చును.

టెండరుదారుల స్వంత ఫారములలో ఆఫరులు సీలుచెసి కవరుమీద "Tender No. CS/SYD/4601 Due on 26-11-45" అని వ్రాసి, యీ ఆఫీసుకు 26-11-45 సా॥ 4 గంటలులోగా అందునట్లు పంపవలెను. ఆఫరు విలువ మొత్తములో 10% సొమ్ము ధరావతు క్రింద యిప్రిమియల్ లేదా రిజర్వుబ్యాంక్ ఆఫ్ యిండియా లేదా గవర్నమెంటు ట్రెజరీలో, బొంబే, కంట్రోలర్ ఆఫ్ సప్లయిస్ (డిస్పోజల్సు) జమకాతాలో, "రివిన్యూ డిపాజిట్సు" అకౌంటు పేర్దున చెల్లించి సదరు రశీదును టెండరుతో జతపరిచి పంపవలెను. గెలుపొందని టెండరుదారులకు డిపాజిట్సు వాపసుచేయబడును.

అంగీకారమునకు ఆఫరులు 20-12-45 వరకు పెట్టి యుంచవలెను. ఆఫరు అంగీకరించినట్లుగా నోటీసుయిచ్చిన తేదీమొదలు నెల రోజులలోగా, ఆ స్థలమునద్ద డెలివరీ పూర్తిచేయవలెను. ఒక ఓడకుగాని, లేదా మూడు ఓడలకుగాని టెండరుదారులు ఆఫరులను పంపవచ్చును. అందిన ఆఫరులలో అన్నిటినిగాని లేదా కొంతభాగమునుగాని నిరాకరించుటకు యీ ఆఫీసుకు అధికారము కలదు.

పాత్రుడుగారి బాలసంజీవిని (Regd)

పిల్లల లివర్ & స్లీన్ వ్యాధులను నివారించును.

డాక్టరు పిల్లాపాపయ్యపాత్రుడు & బ్రదర్,

11, దక్షిణ మాడవీధి, మైలాపూరు, మదరాసు.

కుంభకోణము బ్రాంచి: 7, సారంగపాణి కోవిల, తూర్పువీధి.

తిరుచినాపల్లి బ్రాంచి: 15 పుగళియపిళ్లైవీధి, తెప్పకుళం. P. O.

EID MUBARAK

from

గవర్నమెంటు ఆయిల్ ఫ్యాక్టరి, కాలికట్.

నూనె ఫాక్టరీ:

గవర్నమెంటు బ్రాండ్ పార్కు లివర్ ఆయిల్ అండ్ అడల్ట్ మిక్స్

హై పొటెన్సీ శుద్ధమైన పార్కులివర్ ఆయిల్



ముతకభాగములను పూర్తిచేసి పాలిష్ చేయవలసివచ్చును. అత్యుత్తమమైన పరికరములు, ఖచితమైన పెషినలు, పనిముట్లు, మేధావంతులైన నిపుణులువల్ల మాత్రమే ఆంగ్లో స్విస్ గడియారములలోని యీ తయారింపు సాధ్యమగును.

బ్రిగేడ్ — కావల్రీ.

ఆంగ్లో స్విస్ వాచ్ కంపెనీ.

Anglo-swiss WATCH CO., CALCUTTA

కావలెను

ఇండియాలో అతి పురాతనమైన (1871 లో స్థాపితము) గొప్ప మ్యూచుయల్ లైఫ్ ఆఫీసు తరపున మద్రాసు ప్రెసిడెన్సీ అంతటను, తిరువాన్కూరు, కొచ్చిన్ సంస్థానములలోను, ధారాళమైన వరతులపై యేజంట్లు కావలెను.

వివరములకు

ఎస్. ఏ. రామస్వామి అండ్ బ్రదర్సు,
చీఫ్ యేజంట్లు,
బాంబే మ్యూచుయల్ లైఫ్ అష్యూరెన్సు సొసైటీ లిమిటెడ్.
యెస్ప్లనేడ్, మద్రాసు.

125

నేనే మీరు ప్రతి దినమును ఉపయోగించు సిగరేట్లు..

T.125. tel.

అ. హిం. ఫౌజు సైనిక నేర విచారణ

విద్యార్థుల నిరసన సభలు

మదరాసు, నవంబరు 13: మదరాసులో విద్యార్థులంతా నిన్న కాలేజీలకు పోరాదని, సభలుచేసి భారత జాతీయ సైన్యం విచారణ నిరసించుచు, వారిని విడుదల చేయాలని కోరుచు తీర్మానించాలని స్టూడెంట్సు కాంగ్రెసువారు విన్నవించియుండిరి. పెక్కండ్రు విద్యార్థులు కాలేజీలకు స్కూల్సుకి పోలేదు. 10-30 గం. వాన కురియుచుండుటవలన కాలేజీలు మూసినట్లు ప్రిన్సిపాలు ప్రకటించిరి. వైద్యకళాశాలలందు, దేశీయవైద్య పాఠశాలయందు విద్యార్థులు సభలుచేసి. ఆ. హిం. ఫౌజు సైనికుల విడుదల చేయాలని, ముఖ్యంగా పోలీసు కాల్పులను నిరసించుచు, రాజకీయ ఖైదీలను విడుదలచేయాలని కోరుచును తీర్మానములు గావించిరి.

మైలాపూరులో భారతమందిరం హాలులో జరిగిన బహిరంగ సభయందు అట్లే తీర్మానించబడెను.

కెప్టను బావాజీ ఐ. ఎన్. ఎ. నేరస్తుడు

కెప్టను బావాజీ అను భా. జా. సైనికోద్యోగి పి. బొలసుబ్రహ్మణ్యమదల్యారు బావమరది. ఈతన్నిగూడ విచారణ చేయనున్నారు. మదరాసు సేపర్సుమైనర్సులో 1930 లో సిఎ యిగచేరి, జమేదారయి సింగపూరు పోయెను. అనట ఖైదీగా పట్టుబడినాక భా. జా. సైన్యంలో చేరి కెప్టను పదవి పొందెను.

భారతజాతీయసేన దినోత్సవం

మద్రాసు, నవంబరు 12: ప్రెసిడెన్సి కాలేజి విద్యార్థులు భారత జాతీయసేన దినోత్సవము చేయడానికి యీరోజు ఉదయము పైసన్ పార్కులో సభచేసినారు. రాయుమీనన్ అనే ఒక విద్యార్థి అధ్యక్షత వహించినాడు.

భారత జాతీయసేన తాలూకు వారి నందరినీ వదిలివేయవలసిందనిన్నీ నవంబరు 6 వ తేదీన మధురలో భారత జాతీయ సేనా దినోత్సవ సందర్భములో కాల్పులకు ఉత్తరువులుచేసిన మేజర్పైటును నిరస్తున్నామనిన్నీ బందరు హిందూకాలేజీలో రాజకీయాలలో పాల్గొన్నారనే నెపముతో వెళ్లగొట్టిన యిద్దరు విద్యార్థులను తిరిగి కాలేజీలో చేర్చుకోవలసిందనిన్నీ మద్రాసు పబ్లిక్ హైస్కూలులో సస్పెండుచేసిన విద్యార్థిని హైస్కూలులో చేర్చుకోవలసిందనిన్నీ తీర్మానాలు చేసినారు. ఈ రోజున చాలా మంది విద్యార్థుకళాశాలకు హాజరుకాలేదు.

చవక మోటారుకార్లు

భారత మార్కెటులోనికి వచ్చు అవకాశములేదు

బొంబాయి, నవంబరు 12: రాబోవు సంవత్సర ప్రారంభమున చవక ధరలకు మంచి మోటారుకారులు భారత మార్కెటులోనికి వచ్చు అవకాశము కలదని బ్రిటనునుండియు, బొంబాయి నుండియు కొన్నివార్తలు వ్యాపింపజేయబడినవి. స్వార్థపరులను ఏజంట్లప్రోత్సాహముపై కొన్ని వార్తాహరసంస్థలు ఈ వార్తలను వ్యాపింపజేసెను. ఈ వార్తలు యిప్పుడు అతిశయోక్తులుగా భావింపబడుచున్నవి. ఇందువిషయమై నేను విచారణ చేయగా, ఆంగ్లదేశములో నిర్మింపబడిన మోటారుకారులు కొద్దిగా రాబోవు ఆరు మాసములలో భారతదేశమునందు లభ్యమైనప్పటికి సామాన్యులకవి అందుబాటులో నుండవనీ, తమకు కార్లు లభించునని ఆశలు పెట్టుకొన్నవారిలో నాల్గవవంతుకుగూడ అవి లభ్యము కావని తెలియవచ్చినది. మారకపు సంబంధములను యిబ్బందులుండుటవల్ల యింకా ఆరుమాసముల వరకు అమెరికనుకార్లు లభ్యమగు అవకాశము మరింతదూరముగా వున్నది. బ్రిటనులో కార్లధరలు యిదివరకే 100 కి 40 నుండి 50 వంతులవరకు పెరిగినవి. రాబోవు రెండు సంవత్సరములలో కార్ల ధర యేవిధముగా నుండునో యిప్పుడే ఊహింపశక్యముకాదు. కార్లధర నిశ్చితముగా నుండిపోవుటకు దిగుమతి సుంకములు మరియొక కారణమై యున్నవి. యుద్ధ పూర్వ సంవత్సరములలో 3,500 రూపాయల ధరగల మోటారుకారు రాబోవు మాసములలో 6 వేలకు అమ్ముడుపోవచ్చునని ఈ సందర్భమున చెప్పదగును. ముందు అమెరికను కార్లధర ఆదేశమునందు మోటారుకారు పరిశ్రమలో యిచ్చుకూలికై ఆధారపడియుండును. పనివారికి ఎంతకూలి యివ్వవలెను సమస్య అమెరికను మోటారుకారు నిర్మాణలకు తలపెడకాయగావున్నది.

మోటారుకార్లను నిర్మించుటకు మన దేశములో యిటీవల స్థాపింపబడిన కంపెనీలు రాబోవు రెండు సంవత్సరములలో చాల కార్లు తయారుచేయునని తెలుపబడుట లేదు. స్వ. ని.

ఈజిప్టుపార్లమెంటులో రాజోపన్యాసము

అరబ్ రాజ్యాల స్వాతంత్ర్య పోరాటము

కైరో, నవంబరు 12: ఈజిప్టు పార్లమెంటును నేడు లాంఛనప్రాయంగా తెరుస్తూ, కింగ్ ఫరూక్ ఇలా ఉపన్యసించాడు: "సైన్యాలలోయలో ఐక్యత స్థాపించుటకు, విదేశసేనలను ఉపసంహరింపజేయుట మున్నగు కార్యములు సాధించి దేశస్వాతంత్ర్యాలంకములన్నింటిని తొలగించుటకుగాను ఈజిప్టు సన్నద్ధమగుటకంటే కృతనిశ్చయమై యున్నది. ఈ విషయంలో ఆభీష్టసిద్ధికై. ఈజిప్టుప్రభుత్వము బ్రిటిషు ప్రభుత్వంతో సమాలోచనలు జరుపుతోంది. ఈ ఈజిప్టు బ్రిటిషుప్రభుత్వాలు పరస్పర గౌరవం కలదై సౌహార్దభావంతో మెలగుతున్నయ్.

సమాకారసమతలనే పునాదిమీదపరస్పర బాంధవ్యములను నిర్మించుకోవలెనని రెండు ప్రభుత్వములును హృదయపూర్వకముగా వాంఛిస్తున్నవి. అరబ్-లీగు ఒప్పందము అరబ్ జాతుల చరిత్రలో వైభవసౌభాగ్యాల కాకరముకాగల ఒక నవ్యశకమును ప్రవేశపెట్టగలదని ఉద్ఘాటించి కింగ్ ఫరూక్ ఇలా అన్నాడు:

"అవాంట్ మండలాలలో జరిగినసంఘటనలవలన పరశక్తి కార్యకారి కాజాలదని తేలిపోయింది. పాలస్తీనాలోగూడా ఇదేపాఠం అనువర్తిస్తుంది; జయనిస్టులు అక్కడొక శాంతిజాతిని అణచివేయడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ పాఠంబట్టే, లిబియాకు త్వరలో స్వాతంత్ర్య మివ్వవలసినదని ఈజిప్టు తొందరపెట్టింది."

ఆర్థిక వ్యవహారాలగూర్చి ప్రస్తావిస్తూ, స్టెర్లింగు నిలువల విషయమై ఈజిప్టు ప్రభుత్వం అనుమతిలేనిదే నిర్ణయమేదీ జరుగరాదని తన ప్రభుత్వము కోరినట్లుగా రాజు వెల్లడించాడు. బ్రిటన్ ఈజిప్టు కివ్వవలసిన ఋణంగూర్చి ప్రస్తావిస్తూ ఉభయులకూ సంతృప్తికరమైన పరిష్కార మేదైనా త్వరలో దొరకగలదని ఆశించాడు. రాజ్యంలో ప్రవేశపెట్టదలచిన సంస్కారాలగూర్చి సంభాషిస్తూ, అనేక కొత్త విమానాశ్రయాలు కట్టించడం ఉన్నవాటిని పెద్దవి చెయ్యడం జరుగుతోందని కింగ్ ఫరూక్ వెల్లడించాడు.

చిన్న రైతులకు కొన్ని లాభదాయకమైన వరతులమీద ప్రభుత్వము వారు 500 వేల ఎకరాల భూమి పంపిణీ చేయ నిశ్చయించారనీ, రాబడి కనురూపమైన ఇన్కమ్ టాక్సును ప్రవేశపెట్టి, మొదటి తూరి వసూలైన మొత్తము, బీదసాదల జీవిత ప్రమాణమును హెచ్చించుటకై వినియోగింపబడుతుందనీ కింగ్ ఫరూక్ ప్రకటించాడు.

పత్తి వాణిజ్యాన్ని ప్రోత్సహించడానికిగాను, ధరలను 100 కు 10 వంతులు హెచ్చించడమే కాకుండా, ఎగుమతి పన్ను తీసివేశారనీ, రైల్వే, గిన్నింగు చార్జీలను తగ్గింపుచేశారనీ ఫరూక్ వెల్లడించాడు. స్టెర్లింగ్ నిలువల దేశాలనుంచి, బ్రిటన్ నుంచి దిగుమతి అయే వస్తువులకు అనుమతి పత్రాలు అవసరం లేకుండా చేస్తారనికూడా తెలియజేశాడు.

కింగ్ ఫరూక్ పార్లమెంటుకు రాగానే "ఈజిప్టును దాస్య సాంప్రదాయిక నివాదాలతో జాతీయపక్షమువారు కింగ్ ఫరూక్‌కు స్వాగత మిచ్చారు. రాజు ఉపన్యాసంలో ఈజిప్టు జాతీయాశయాలగూర్చి ప్రస్తావించిన ప్రతి పర్యాయమూ సభికులు హర్షము వెలిబుచ్చారు.

హిట్లరు జీవించియున్నాడా?

లండను, నవంబరు 12: హిట్లరు సజీవంగానుండి బవుశా స్పెయినులో దాసుకొనియుండవచ్చునని యిక్కడ ప్రపంచ యువకసమావేశానికి హాజరగుచున్న ఫ్రాన్సులోని స్పానిష్‌గొరిల్లాల నాయకుడు జనరలు లూయీ ఫెర్నాండెజ్ చెప్పాడు.

ఫ్రాన్సులో జర్మనులు పరాజయమొందినపుడు వారిలో 40,000 మంది స్పెయినులోకి దాటిపోయారనీ వారి నందరిని స్పెయిను విదేశీయ సైనికదళములో చేర్చుకొన్నారనీకూడా జనరల్ ఫెర్నాండెజ్ తెలిపాడు. (రాయిటరు)

ద్వితీయ ఆంధ్ర రాష్ట్ర విద్యార్థుల కాంగ్రెసు మహాసభ

సంధ్యాల, నవంబరు 12: ద్వితీయ ఆంధ్ర రాష్ట్ర విద్యార్థుల కాంగ్రెస్ మహాసభ నిన్న యిక్కడ ప్రారంభమైంది. అనేకమంది ప్రతినిధులు సభకువచ్చారు. సంఘ ఉపాధ్యక్షులగు శ్రీ కే. కోటిలింగాలు గారు మహాసభను ప్రారంభించారు. అఖిల భారత విద్యార్థుల కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ శంకర్ సక్సేనా గారు అధ్యక్షత వహించారు. శ్రీ యస్. యస్. బాట్లివాలా (బొంబాయి) శ్రీ యం. సల్లంగారు గారు ఉపన్యసించారు. (అ. ప్రె)



జయింపవలసిన కొత్త ప్రపంచాలు

మీబిడ్డ మానవ సౌఖ్యమునకుగాను క్రొత్త ప్రపంచాలను జయించే శక్తిగల అశోకుడు కావచ్చును. లేదా అక్బరు కావచ్చును. అయితే అతడు తన జీవితములో గొప్ప పనులు చేయగలిగేటట్లు మీరు యిప్పుడే తగిన అవకాశములను కల్గించవలెను. ఏమైనప్పటికీ అతడు ఆధునిక విద్యవల్ల పొందగలిగే సౌకర్యాలన్నీ మీరు యేర్పర్చవలెను. మాయెడ్యుకేషన్ పాలిసీ తీసికొంటే మీ బిడ్డ భవిష్యత్తు సుస్థిరపడుతుంది.

న్యూ ఏషియాటిక్ ఇన్స్యూరెన్సు కంపెనీ, లి"

జీవితము, అగ్ని, నౌక, ప్రమాదము

హెడ్ ఆఫీసు:
జీవితం: న్యూయేషియాటిక్ బిల్డింగు
కనాట్ సర్కస్, న్యూఢిల్లీ.
జనరల్: 8, రాయల్ యెక్ స్చేంజిప్లేస్
కలకత్తా.

మద్రాసు బ్రాంచి: 289, లింగిచెట్టివీధి. జి. టి.
తిరుచునాపల్లి ఆఫీసు: వినాయకపురం. తెన్నూరు.
కాలికట్: హుజూర్‌రోడు (మలబారు)
బెజవాడ: గాంధినగర్.



ఫోటో కెమెరా

రు. 5-12 మాత్రమే

ఏ యిబ్బంది లేకుండా చక్కని ఫోటోలను తీసుకొనేటట్లు యీ కెమెరా ఖచితమైన కిడైమాలో తయారు చేయబడినది. దీన్ని వాడటం చాల సులభం. కొద్ది ఖరీదులో యిది నిజముగా ఆకర్షణీయమైన కెమెరా. మీకు నచ్చకపోతే ఖరీదు వాపసు చేయబడును.

బాక్సుకెమెరా, ఫిలిం, కార్డులు, కెమికల్సు, వాడే విధం అన్నిటితో రు. 5-12 ప్రత్యేకరకము రు. 7-4

ఫోల్డింగు రు. 15/- ప్యాకింగు పోస్టేజి రు. 1/- జాబులు ఇంగ్లీషులో వ్రాయవలెను.

Imperial Chamber of Science,
A. P. P. B. 61, LAHORE. A (2-29)





స్వస్తిక్ ఆయిల్ మిల్సు. లి., బొంబాయి. 15

సేల్సు డిపో: 158 బి. బ్రాడ్వే, జి. టి., మదరాసు.



భూమిని సారవంతముగా చేయుడు

సాధ్యమైనంత ఎక్కువపంట పండించుటకు మీ భూమిని సారవంతముగా చేయవలెను. భూమిలోనున్న లవణములను పైగ్లు తీసుకొనుటచేత అచ్చటి లవణములు తక్కువగును. అందువల్ల మీ భూమి నిస్సారవంతమై తక్కువ ఫలము నొసగును.

తాతావారి 'సూర్యమెన్యూర్ మిక్స్చర్' (ఎరువు) లో ఈ క్రింది లవణములు గలవు:- పైర్లకు శక్తిని చేకూర్చు నత్రజని (నైట్రోజన్) పేళ్ళకు శక్తిని చేకూర్చి త్వరగా ఫలమునొసగుటకు భాస్వర ద్రావకము (ఫాస్ఫోరిక్ ఆసిడ్) పైగ్లు దృఢముగానుండి మేలు రకము గింజలకు తౌరము (పొటాష్) 'సూర్యమార్క్' ఎరువును యుపయోగించి మీ భూములను సారవంతముగాచేయుడు. శ్రేష్ఠమైన ధాన్యము ఎక్కువగా పొందగలరు.

SURYA
సూర్య మెన్యూర్ మిక్స్చర్

* కోటలలో కాయకూరలకు
* ఉర్లగడ్డలు * వరి
* తేయాకు * చెరుకు
* కాఫీ * పెంకాయ
* రబ్బరు * ప్రత్తి

వీటిని పండించుటకు ప్రత్యేక ఎరువు గలదు.

తయారుచేసినది:
తాతా ఆయిల్ మిల్సు కంపెనీ, లిమిటెడ్,
టాంకోసేల్సుడిపార్టుమెంటునుండి తెలిపినది.
టాంకో సేల్సు డిపార్టుమెంటు, మద్రాసు - [illegible]

Copyright: Tata Oil Mills JWT(B) LTD.

D.D.D.

కురుపులకు

కురుపులు, వ్రణములు బొల్లలు, యెగ్జిమా, చేనుగగజ్జి మొదలైన చర్మవ్యాధుల పాలిట డి. డి. డి. ప్రిస్క్రిప్షన్‌తో (D. D. D. Prescription) ఆంతి మొందింపకొనవచ్చును. అద్భుతమైన యీ మందు ప్రపంచము నిర్మాణ లోపలికి చొచ్చుకొనిపోయి క్రిములను వెంటనే సంహరించి బాధను పోగొట్టును. పుండు నీరు పట్టి విడిపడుచు కాపుంత యిది రాపాడును. డి. డి. డి. ప్రిస్క్రిప్షన్ (D. D. D. Prescription) యింద్రజాలమువలె పనిచేయును. డి.డి.డి.ప్రిస్క్రిప్షన్ (D. D. D. Prescription) తెమిస్సుల వరకు పావులోను దొరుకును. మీ మంచిపేరు తెల్లవ్వకుండ ఒకటి తప్పక నుంచికొనుడు.

ఏనుగగజ్జి మొటిమలు యెగ్జిమా సమస్త చర్మ వ్యాధులకు అద్భుతమైన ప్రపంచౌషధము పోగొట్టును.

డి. డి. డి. ప్రిస్క్రిప్షన్

D.D.D. PRESCRIPTION

మేము రు. 1,000 సవాలుచేస్తాము

ఒక అద్భుత సృష్టి

WE CHALLENGE Rs.1,000

A WONDERFUL INVENTION

MAGIC RING

మా ఉంగరం మాతికు, మెస్మరిజం పవరు వహియంతో తయారుచేయబడింది. ఇది ఇంద్రజాలంలాగా పనిచేస్తుంది. ఈ ఉంగరం పెట్టుకున్నవా రెవరైనాసరే అతడు తలచుకున్నది ఎంతకష్టమైనదైనాసరే, చేతికి చిక్కునిదైనాసరే, నెరవేరుతుంది. ఇది మిమ్మల్ని ఎట్టిజబ్బులనుండైనాసరే ఏవిధమయిన ప్రమాదాలనుండైనాసరే రక్షిస్తుంది. దుష్టగ్రహదోషమంటదు. మీరు ప్రేమ విషయాలలోను, వ్యవహారాలలోను, ఉద్యోగంలో జయం పొందుతారు. కావలసినంత డబ్బునంపదిస్తారు. ఒక్కమాటలో చెప్పాలంటే ఈఉంగరం మీకు అంగరక్షగా పనిచేస్తుంది. ఒకమాటు ఉపయోగించి దీని అద్భుతఫలితాలు తొలిరాత్రే కనిపెట్టండి. ఖరీదు రు. 1-15-0, 3 రు 5 లు. 12 రర రు. 18 ఘాత్రమే. ప్యాకింగు, పోస్టేజికి రు 0-13-0 లు అదికం. 2 (2-102)

పనిచేయలేదని ఋజువైతే ఖరీదు వాపసుచేస్తాం.

MOHINI BHANDAR, P.B. 233, LAHORE

ఘనసారచందిని

ఇది ఎరుపు, తెలుపు, పసిమి, చురుకుగల అంటు వ్యాధులను శీఘ్రకు సంహరించు కునువ్యాధులను అద్భుతముగా అంతించును. సీసా రు 1/12/-. అనుపానమునకు చందిని అత్తరు సీసా 1 కి రు 0-12-0.

సవాసంజీవి మాత్రలు

ఇది సవాసేహం, కొనుకు, మచ్చలు, చర్మరోగములు, తళ్లు మొ॥ వ్యాధులను నిర్మూలముచేయుటలో అద్భుతమైనది. 20మాత్రలు సీసా రు 1-8. పోస్టేజిప్రత్యేకం.

పి. శి. ఏ. అండ్ కంపెనీ,

ఆయుర్వేదసమాజం, పెరిదేవి, నెల్లూరుజిల్లా.

WANTED

AGENTS FOR SELLING Oil Ghanis on Commission basis in Madras Presidency. Please communicate at once with Jas. Alexander & Co. Ltd., 15, Watgunge Street, Kidderpore P. O., Calcutta, stating terms etc.

V (SCABIES) సబ్బు

దద్దురులు, గజ్జి, తామర, తిదితెలి దీర్ఘ చర్మవ్యాధులకు శ్రేష్ఠమైనది. Victory Chemical & Pharmaceutical Works, Ltd., Chalakudi.

ఈ జీవం రక్షించబడితీరాలి...

లివరు వ్యాధి ముదిరిన సమయంలోనాదా పిల్ల ప్రాణాన్ని కాపాడవచ్చును.

తెలియకనో అశ్రద్ధవలననోతేక సరియైన చికిత్స లేకనో పిల్ల దుస్థితి చెందటంతోపాటు లివరుగట్టిపడటం, లివరు ప్రదేశంలోనొప్పి, ఉష్ణోగ్రత, పసికట్లు (ఇందువలన మూత్రము, కళ్లు, చర్మము పసుపుపచ్చనా వుండుట), పొత్తికడుపు పెద్దదికావటం, పొత్తికడుపు నరాలు ఉబ్బటం, కాళ్లు చేతులు, ముఖం వాచటం, ఈ మొదలైన లక్షణాలు కలుగుతున్నప్పుడు భయపడవద్దు. ఈ పరిస్థితుల్లోకూడా సరియైన శ్రద్ధతీసుకుని జమ్ముపారి లివర్‌క్యూర్ "కాంప్లీకేటెడ్" వాడినట్లయితే పిల్ల బాగుపడవచ్చును.

పేలకొలదిపిల్లలను మృత్యువువాతనుంటి రక్షించటానికి జమ్ముపారి లివర్‌క్యూర్ 35 సంవత్సరాలుగా ప్రత్యామ్నాయంగుండినది: పసిపిల్లలకును &. స్త్రీలకు వ్యాధులకు ఇదే దివ్యౌషధమని చెప్పుటం అతిశయోక్తికాదు.

జమ్ము వారి లివర్ క్యూర్

వివరములకు:

జమ్ము వెంకటరమణయ్య & సన్స్,

మైలాపూరు — మద్రాసు.

బ్రాంచీలు — బొంబాయి — కలకత్తా — లక్నో — తిరువనంతపురి — బెంగళూరు — విజయనగరం.

J. 58.

రాజమహేంద్రవరం సభలో దౌర్జన్యం

సభలోపాల్గొన్నవారి ప్రకటన

నిన్న సాయంకాలం 6 గంటలకు కమ్యూనిస్టు మ్యూనియం యనురుగా మన్న మైదానములో యువజన కాంగ్రెసు వారి యువజనోత్సవమును జరిగింపగలభి జరిగినది. శ్రీ భూపతి కోటీశ్వరరావుగారు మాట్లాడుచు కమ్యూనిస్టు చర్యలు ఖండించుచు కొన్ని సవాళ్లు చేసిరి. ఆ సవాళ్లకు కమ్యూనిస్టు లెవరైన సమాధానమీయవచ్చునని రి. అన్నకు సభలోనుంచి ఒక కమ్యూనిస్టులేచి తనకు 5 నిమిషములు వ్యవధియిచ్చిన సమాధాన మిచ్చెదనని. యింతలో అగ్రశ్రేణులు లేచి సమాధానము లకు పుస్యాదులు అనంతరము అవకాశ మియ్యబడునని చెప్పుచు పంచేసారులు పున్నవారు సభలో కేకలు వేయుటకన్న లిఖిత పూర్వకముగా వ్రాసియిచ్చిన సమాధాన మియ్యబడుననిన్ని చెప్పిరి. ఇంతలో కమ్యూనిస్టులు నాల్గుమూలలనుండి కేకలు వేయుయ వేదికపైకి రాళ్లురువ్వ నారంభించిరి. ఒకరాయికచ్చి శ్రీ డాక్టరు కే. యల్. నరసింహారావుగారి ఖాదీమహిళా శిక్షణ శిబిరములో శిక్షణ పొందుచున్న అత్తిలి పద్మావతి అను 8 ఏండ్ల బాలిక నుదుటిపైతగిలి బలమైన గాయమైనది. వెంటనే ప్రథమచికిత్స చేయబడినది. నామీదకూడ రాళ్ళుపడినవి.

కాళీభట్ల వెంకటరమణమ్మ

నేను మీటింగునకు వచ్చినాను. మీటింగు జరుగుచుండగా శ్రీ భూపతి కోటీశ్వరరావుగారి ప్రశ్నలకు జవాబు చెప్పెదమని ఇద్దరు ముగ్గురు కమ్యూనిస్టులు లేచినిలబడిరి, సభాధ్యక్షుడు వారిని కూర్చుండమని కోరిరి. మరియు సభలోని వారలు కొంతమంది వారిని కూర్చుండమని కేకలువేసిరి. ఇంతలో చాలామంది సభికులు లేచినిలుచుండిరి. సభా వేదికమీదకు పలుదిక్కులనుండి బొమ్మరాళ్లు విసరబడినవి. ఒకరాయి ఒకచిన్న ఆడపిల్ల నుదుటపై బడి పెద్ద గాయముతగిలినది. ఇరువది నిముషముల సేపుమట్టు తిరిగినభ సానకూలముగా జరిగినది.

తం. రామశేషు.

కమ్యూనిస్టుల దౌర్జన్యం

గుడివాడ, నవంబరు 7: నిన్నటి దినము అద్దంకి గోపాలస్వామి (కాంగ్రెస్ నీడరు) గారు గుడివాడ గవర్నమెంటు ఆసుపత్రిలో అపాయకరమైన జబ్బులో కాంగ్రెసు సేవకుల సహాయంచే చేర్చబడిరి. రావులపాడు గ్రామములో కాంగ్రెసువారికిని కమ్యూనిస్టుపార్టీకిని గల అంతఃకలహములచే శ్రీ గోపాలస్వామిగారు దోసపాడు రైల్వేస్టేషనుకు వెళ్లుచుండగా కమ్యూనిస్టు మెంబర్లు కొట్టినట్లు తెలుస్తూంది.

యీ ఉదయము ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ టంగుటూరి ప్రకాశంపంతులుగారు, తమ తుపాను నష్ట ప్రదేశములు కార్యక్రమములో పై వార్తనిని వెంటనే గుడివాడకు శ్రీయుతులు టి. విశ్వనాథం, గో॥ బ్రహ్మయ్య, వల్లభనేని రామబ్రహ్మంగార్లతో దయచేశారు. ఆసుపత్రిలో యున్న గోపాలస్వామిగారిని, వారి శరీరం పైనున్న 32 గాయాలను స్వయముగా చూచి, వారిపక్క వాగ్మూలం పుచ్చుకొన్నారు.

కమ్యూనిస్టు ప్రచారం

మంగళగిరిపురం, నవంబర్ 6: ఆంధ్ర కమ్యూనిస్టు నాయకులు పుచ్చలపల్లి సుందరయ్యగారు దివితాలూకా మంగళగిరిపురంలో కమ్యూనిస్టు ప్రచారంచేశారు. సాయంకాలం జరిగిన బహిరంగసభకు మారెంపాటి సీతారామయ్యగారు అధ్యక్షత వహించారు. సుందరయ్యగారు ఉపన్యసిస్తూ, కమ్యూనిస్టుపార్టీ లక్ష్యాలను వివరిస్తూ ఎవ్వరికి 100 ఎకరాలకు మించి ఉండకూడదనీ, అయితు ఎకరాల లోపు రైతులు శిస్తుకట్టలేనంత నవసరంలేదన్నారు. కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థులను గెలిపించాలని రైతులను హెచ్చరించారు.

రాష్ట్ర హిందీమహాసభలు

డిశంబరు, 8, 9 తేదీలలో రాజమండ్రిలో 16 వ ఆంధ్రరాష్ట్ర హిందీమహాసభ, 12 వ ఆంధ్రరాష్ట్ర హిందీ ప్రచారక సమ్మేళనము జరుగుతుంది. హిందీమహాసభకు అధ్యక్షులుగా శ్రీ భోగరాజు పట్టాభి సీతారామయ్య పంతులుగారు ఎన్నుకొనబడినారు. పట్టాభి సీతారామయ్య పంతులుగారు అధ్యక్షత వహించుటకు అంగీకరించినారు.

పాకిస్థాన్ అనర్థదాయకం

తాడిపత్రితాలూకాచేనేత కార్మిక సంఘం వారి ఉచిత వైద్యశాలకూ రాత్రి పాఠశాలకూ కేంద్రశాసనసభా సభ్యులు శ్రీమాన్ అనంతశయనం గారు ఈ 5 న ప్రారంభంచేశారు. తరువాత గాంధీ మైదానంలో జరిగిన సభలో పాకిస్థాన్ మన దేశానికి అనర్థకమనీ, ఉత్తర డివిజనుకు నేమనిల్టు పనిచేసి నిలబడిన జనాబ్ ఇబ్రహీం గారికి వోట్లు యివ్వాలనీ చెప్పారు.

ఆంధ్రరాష్ట్ర ఆయుర్వేద కాంగ్రెస్

డాక్టర్ గోపాల్ల వెంకటేశ్వర్లుగారు బెజవాడనుంచి ఇలా తెలుపుతూన్నారు: వైద్యులు, భిషగ్వరులు బెజవాడలో ఈ నెలాఖరులోగా పంచదే మల్లాంధ్ర రామమూర్తి శాస్త్రిగారి అధ్యక్షతన జరుగుతే వి. డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య పంతులుగారు, డాక్టర్ ఆనంట లక్ష్మీపతిగారు, శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు, ప్రభువాడ భయంకర కృష్ణమాచార్యులుగారు, డాక్టర్ వైద్య సత్రహ్మణ్య శర్మగారు మున్నగువారు పాల్గొంటారు. జ్యోతిష్యులు, వైద్యాభిమానులు, దయచేయగోరుతున్నాము. తేదీలు, ప్రోగ్రామూ త్వరలో ప్రకటిస్తాము.

చేనేత వ్యాపారుల సభ

చిత్తూరుజిల్లా నూలు వ్యాపారస్థులు జి. వెంకటేశ్వరరావుగారి అధ్యక్షతను ఏకాంబ్రకుప్పంలో గత 25 న సమావేశమైనారు. సావకి తంగవేలుమొదలిఁబూరు గారు అధ్యక్షులుగా, పేర్నేటి వెంకట్రామయ్యెట్టిగారు కార్యదర్శిగా కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

వీణ కచేరీ

బాపట్ల టౌన్‌హాలులో ఈ 5 న వైణిక విద్వాంసులు శ్రీ అయ్యగారి సోమేశ్వరరావుగారు వీణ కచేరీ చేశారు. పాటలు రు 116 లు సమర్పించి వైణికుల్ని సన్మానించారు.

పెద్దపులి భయం

శ్రీకాకుళం, నవంబరు 9: ఒత్తిలి, బాలసింగి, గుణపురం ప్రాంతాలలో నెల్లాళ్ల నుంచీ పెద్దపులి విచ్చలవిడిగా సంచరిస్తున్నది. పశువులను, మనుష్యులను ఎత్తుకుపోతూన్నది. ఆ ఆ ప్రాంతీయులు భయపడుతూన్నారు.

నెహ్రూ జన్మోత్సవం

బెజవాడ, నవంబరు 12: పండిత జవహర్లాల్ నెహ్రూ 57 వ జన్మోత్సవం నాడు అయ్యదేవర కాళేశ్వరరావుగారు అభినందన తెలిపారు. భారతస్వాతంత్ర్యము లోకశాంతి స్వాతంత్ర్యాలు స్థాపించవలసి నెహ్రూ 125 సంవత్సరాలు జీవించాలని అ. కాళేశ్వరరావుగారు తంతి పంపారు.

హరిజనాభ్యుదయం

ఆంధ్ర హరిజన నాయకులు వేమూరి కూర్మయ్య, యస్. నాగప్ప, కె. మణ్యుగం, సాకేటి గురువులుగార్లు గత 29 న అవనిగడ్డ వచ్చిరి. 28 ఉదయం మోపూరుమాడిలో సభజరిగింది. కాంగ్రెసు హరిజనులకు చేసినసేవను గురించి ప్రసంగించారు. కాంగ్రెస్ అభ్యర్థులకే హరిజనులందరూ వోటు ఇవ్వాలని హెచ్చరించిరి. సాయంత్రం సీతాయలంక కోటగిరి లంకలలో రాత్రి బందరాయి చెర్వు గ్రామంలో బహిరంగ సభలను ఏర్పాటుచేసిరి. హరిజన సమస్యలనుగురించి గాంధీజీ హరిజనులకు చేసిన అమోఘసేవనుగురించి విపులంగా ప్రసంగించిరి. కాంగ్రెస్ పక్షాన్నే హరిజనులందరూ నిలబడాలని హెచ్చరించిరి. హరిజన నాయకులకు ప్రజలు గొప్పస్వాగతం ఇచ్చారు.

శ్రీ బి. యస్. మూర్తి సన్మానం

హరిజన కవి మాజీ పార్లమెంటరీ కార్యదర్శి బి. యస్. మూర్తిగారిని యలమర్రు గ్రామస్థులు సన్మానించినారు. సన్మానసభకు బౌద్ధవాఙ్మయ బ్రహ్మ దుగ్గిరాల బలరామ కృష్ణయ్యగారు అధ్యక్షత వహించారు.

30 వ తేదీ నాయకులు పెద్దప్రోలు చేరిరి. బహిరంగసభ జరిగింది. వర్ణభేదము పాటింపక అందరూ సభకు హాజరైరి. కూర్మయ్యగారు కాంగ్రెస్ అస్పృశ్యతా నివారణ కార్యక్రమము గురించీ, కాంగ్రెస్‌కే ఎందుకు వోటుచేయవలసిందనే విషయం గురించి ఉపన్యసించారు. మణ్యుగంగారు నందనార్ హరికథను చెప్పిరి. మద్యపానమును మానివేయవలసిందని కూలీల హెచ్చరించిరి. ఇక్కడ్నుంచి పీరు మోపిదేవి జెల్లిరి.

మదరాసు ప్రభుత్వము షెడ్యూల్డు జాతుల నిమిత్తము ఏర్పాటుచేసిన గెజిటెడ్ ఆఫీసరు పదవులన్నియు ఆంధ్రావిభులకే ఇవ్వబడుచున్నవనియూ, అట్లు గాక ఆని ఆంగ్లులకున్నూ తగిన ప్రాతినిధ్యం ఇవ్వవలసిందిగా అధికారులను కోరుచూ సభలు బరిపి తీర్మానాలు చేయవలసిందని మదరాసు ఆంధ్రహరిజన మహాసభ ఉపాధ్యక్షులు నిప్పట్ల రోశయ్యగారు హెచ్చరిక చేస్తున్నారు.

చేనేత ప్రచారకశిక్షణ శిబిరం

ప్రకాశం కోటయ్యగారు ఇలా తెలుపుచున్నారు: గాంధీచేనేత పారిశ్రామిక సంఘ యాజమాన్యాన మంగళగిరిలో ప్రచారం ఈ 16 నుంచీ ప్రారంభింపబడుతుంది. ప్రారంభోత్సవం డాక్టర్ భోగరాజు పట్టాభిసీతారామయ్యపంతులుగారు జరుపుతారు. ఇమడ్తి వీరభద్రరావుగారు సభకు అధ్యక్షతవహిస్తారు.

సంపాదక లేఖలు

ఉ. విశాఖజిల్లా హెడ్ క్వార్టర్స్

భాస్కరరావు పట్నాయక్ గారు చికాకోలునుంచి ఇలా తెలుపుచున్నారు:

విశాఖపట్నంజిల్లా బైఫర్‌కేషన్ సందర్భంలో కలెక్టరాఫీసు చికాకోలులో ఉంచటానికి ఉద్దేశించారు. కాని, విజయనగరంలో హెడ్ క్వార్టర్స్ పెట్టేట్టుగా యిప్పుడు తెలుస్తున్నది. చికాకోలులో కల్గిన్సు లేదని సాకుచెప్పి హెడ్ క్వార్టర్స్‌ను విజయనగరానికి తీసుకుపోవ అచ్చటి ప్రముఖులు ఉద్దేశిస్తున్నారు. ప్రభుత్వం తలచుకుంటే భవనాలకు కొదువలేదు. కొంతగడువిచ్చి తగినరీతిని ప్రభుత్వం సహాయం చేస్తే పక్కా బిల్డింగ్సు కట్టించి ప్రభుత్వంవారికి ఇవ్వడానికి పలువురు ధనికులు ఇక్కడ సిద్ధంగాఉన్నారు. ఇంగుకుగాను, కలప, ఇనపసామగ్రి, సిమెంటు మున్నగువాటిని సర్కారువారే మంగా సప్లయిచేయవలసి ఉంది. చికాకోలుకు 6, 8 మైళ్లదూరంలో దూసి, ఆముదాలవలసలందు రైలుస్టేషన్లుఉన్నవి. కలెక్టరాఫీసు పెట్టినవెంటనే ఒక దూస్టి కేటు లైనువేసి వార్తాపెకార్యాలకు ఇబ్బంది లేకుండా చేసుకోవచ్చును.

హెడ్ క్వార్టర్స్ విశాఖపట్నంలో ఉన్నా, విజయనగరంలో ఉన్నా ఒకటే. ఉత్తరవిశాఖజిల్లాకు విజయనగరం చాలా దూరాన ఉంది. హెడ్ క్వార్టర్స్‌ను విజయనగరానికి తీసుకొనిపోయి, ప్రజలసౌకర్యాలను పాటించకపోతే- జిల్లాను విభజన చెయ్యవలంలో అర్థంలేదు. ప్రజాక్షేమాన్ని గమనించడమే ప్రభుత్వ కర్తవ్యం.

చికాకోలుకు అన్ని ఆఫీసులూ వచ్చినవి. జిల్లాపోలీసు సూపరింటెండెంటు ఆఫీసుమాత్రం విజయనగరానికి పోయింది. కలెక్టరాఫీసుకూడా విజయనగరానికి పోవటం అనర్థదాయకం. ప్రజలకష్టసుఖాలు గమనించి, న్యాయం ఆలోచించి కలెక్టర్ ఆఫీసును చికాకోలులోనే సర్కారు ఉంచుతారని ప్రజలు ఆశతో ఎదురుచూస్తున్నారు.

* * *

సెంట్రల్ ఎసెంబ్లీ ఎన్నికల జాబితాలు

సెంట్రలు ఎసెంబ్లీ ఎన్నికల దినము సమీపించినను, ఓటర్ల జాబితాలు ప్రభుత్వకార్యాలయములలో అమ్మకమునకు సిద్ధముగా లేకున్నవి. స్థానికాధికారులను అడిగినయెడల వాటిగరలు నిర్ణయింపబడనందున అమ్ముటకు వీలులేదనుచున్నారు. ఓటర్ల జాబితాలు లభించనందున ప్రచారమన కెంతయో ఆటంకము కలుగనను విషయ మందరికి తెలిసినదే. జాబితాలు ప్రకటించినవాటికే ఖరీదు నిర్ణయింపబడి, అమ్మకమునకు సిద్ధముచేయవలసియుండినను, ఇంతవరకు జరుగుచేయుట ఆశ్చర్యకరమను విషయము. ఇట్టి అడ్డంకులు కలుగజేయుట యెందులకో తెలియరాకున్నది

వోలేటి నరసింహస్వామి,

శ్రీకాకుళం.

* * *

సవరుల దుస్థితి

శ్రీకాకుళంనుంచి శ్రీ బలిజేపల్లి నాగేశ్వరశాస్త్రిగారు యిట్లు తెలుపుతున్నారు: పార్వతీపురం తాలూకా యేజెన్సీ గ్రామములలో సవరులు చాలా దైన్యస్థితిలో యున్నారు. జబ్బులు, ఆర్థిక దుస్థితి కొరతగానున్నది. వైద్యసహాయము రోడ్లు లేమి చాలా యిబ్బందిని వీరలకు కలుగజేయుచున్నవి. వారి దినుసులు అమ్ముకొనుటకు తగిన సౌకర్యములు లేవు అవిద్య అజ్ఞానమువలన వర్తకులు వారిని మోసగించుచున్నారు. కాబట్టి గవర్నమెంటువారు యీ దీనుల అభివృద్ధికి తగిన యేర్పాట్లు చేయుట అత్యవసరము.

* * *

వర్తకసంఘాలలో తగినకట్టుబాట్లు కలిగించ ప్రార్థన

పాలనరసింహస్వామిగారు భీమవరం నుంచి ఇలా తెలుపుతూన్నారు:

తుపానువల్ల పంటలు పాడైనవి. ఇదే సమయం అని పేరాసగల వర్తకులు మోసాన్ని కల్పించటానికి ప్రయత్నింపగూడదు. ప్రజలు ఆందోళన చెందుతూన్నారు. ఉదార స్వభావులగు వర్తకులు వర్తక సంఘాలలో తగిన కట్టుబాట్లు కావించి ఆంధ్రదేశాన్ని మహావిపత్తునుంచి కాపాడ వారిని ప్రార్థిస్తున్నాను.

కార్మికోద్యమం

అంగలూరు, నవంబరు 5: బందరు కార్పొరేషన్ కార్మికులు గొట్టిపాటి వెంకటేశ్వర రావుగారి యింటివద్ద యలమర్తి కోటయ్యగారి అధ్యక్షతను ఈ 4 న సమావేశమైనారు. అట్లూరి సీతారామయ్యగారు కార్మికసంఘాల ఆవశ్యకతనుగూర్చి చెప్పారు. యలమర్తి కోటయ్యగారు అధ్యక్షులుగా, కొమ్మూరి మల్లికార్జునరావుగారు కార్యదర్శిగా కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

కర్నూలు మ్యునిసిపల్ కౌన్సిల్ అవసరసమావేశం

కర్నూలు, నవంబరు 10: జూటూరు రామయ్యశ్రేష్ఠిగారి అధ్యక్షతన మ్యునిసిపల్ కౌన్సిలు అత్యవసరసమావేశ మొన్న జరిగింది. ఒక సినిమాహాలును నిర్మించుటకుగాను సర్కారువారిని 60 వేలు అడ్వాన్సు కోరారు. రెడ్‌క్రాస్ సంఘంవారు నడుపుచున్న ప్రసూతి శిశుపోషణ కేంద్రాన్నీ, అక్కడ పనిచేస్తూన్న సిబ్బందిని, పరికరాలనూ నాటి చిరాస్థి మెదలయినవానిని తమస్వాధీనంలోకి తీసుకోడానికి కౌన్సిలు వారు అంగీకరించారు. ఉత్తరసర్కారులలో సుపామబాధితుల సహాయార్థం రు 101 లను మంజూరు చేశారు. మ్యునిసిపల్ హైస్కూలులో కృత్తి విద్యను ప్రవేశపెట్టే విషయం చర్చించి, ఇందుకు కావలసిన సొమ్మును సర్కారువారు ఉచితంగా యిస్తేగాని వీటిని ప్రవేశపెట్టటానికి వీలులేదని తీర్మానించారు

మీ పిల్లలు జబ్బుగానుండి అనస్థపడుచున్నయెడల బి. పి. పి. పిల్లియు.

గ్రేప్ మిక్చర్

దివ్యంగా పనిచేయును.

అజీర్ణము, పిత్తము, బంకవిరేచనములు, పండ్లువచ్చుకాలమున సాధారణముగ కలుగు జబ్బులు వరుసగా లన్నిటిని కుదుర్చును.

BENGAL CHEMICAL

Calcutta ;; Bombay.

ఎజంట్లు ఎఫ్ దేశాయి గెండర్ అండ్ కో

41 బందరువీధి మద్రాసు

70 యేండ్లకు పైగా

'ఓరియంటల్' అసంఖ్యాకమైన గృహములకు, కుటుంబములకు, శాంతి, భద్రత చేకూర్చినది 1941 లోనే 87,398 మంది పాలిసీ హోల్డర్లకు బాదాపు

రు. 22,00,00,000

ఒరకు రక్షణ యొసగబడినది.

నిధి రు. 36¾ కోట్లకు పైగా

మీ జీవితకాలమా సంబంధమయిన అవసరము లన్నిటికి మాతో సంప్రదించిన మిక్కిలి లాభదాయకముగా మండును

ఓరియంటల్

గవర్నమెంటు సెక్యూరిటీ లైఫ్ అస్యూరెన్సు కం॥ లి॥

ఇండియాలో స్థాపితము 1874 హెడ్డాఫీసు బొంబాయి

బ్రాంచి ఆఫీసులు

"ఓరియంటల్ బిల్డింగ్సు" ఆర్మీనియన్ వీధి, డి. టి., మదరాసు.

"లక్ష్మీ నిలయం" మెయిన్ రోడు, విశాఖపట్టణము

హింద్ సైకిల్సు

ఇదివరకు కంటె హెచ్చుగాను మేలైనవిగాను దొరకును



రోడ్డుపై ఉరుకుగా వుండు ఉపయోగ్రత కష్టంగా వుండు పప్పు గారి అనుభవాలంగా తేకపోవుట్చు ఈ సైకిళ్లు మాత్రం మిమ్ములను మోసపుచ్చవు

రోడ్డర్ సైకిళ్ళు ఫ్యాసిలు పుపుకలు 22 & 24" క్రోమియం ప్లేటు ఆంధ్రదేశమంతటా మాంచి గుర్తింపు

HIND CYCLES

హింద్ సైకిల్సు లిమిటెడ్, 251 వర్లి, బొంబాయి

మేనేజింగు యజంట్లు బిల్లా బ్రదర్సు లిమిటెడ్

క్వాలిటీ సెంట్రాసముంలో ఎదో మద్రాస ప్రెసిడెన్సీ యజంట్లు

డీలర్సు ట్రేడింగ్ కంపెనీ 44 అర్మీనియన్ వీధి ఇపుడుగానర్లి

బ్రాంచి 11 బ్రాడ్వే మదరాసు

మతసామరస్యమునకై అంకిత మియ్యబడినది

ఒక మతము సత్యంగా వుంటే తదితర మతములన్నియు సత్యంగా వుండావి

ఈస్టరన్ రెమిడీస్ (బెంగాల్)

సిద్ధమైన ఆయుర్వేదౌషధములు

తయారు చేయువారు

కలకత్తా ఆఫీసు

143, బి. కే. మాయిత్రారోడ్,

బార్నగోర్, 24 పరగణాలు,

మద్రాసు సెంటర్

17-సి, బ్రాడ్వే, ఎ॥ బి॥

మదరాసు

జెన్రల్ యేజంట్లు — వెస్టర్న్ ఎక్ స్ట్రాక్టు అండ్ కెమికల్సు, కలకత్తా

సెల్సు యేజంటు — సి. ఎ. రామణాచారిగారు ట్రంకురోడ్డు, కర్నూలు

210-11, లింగచెట్టి వీధి, మదరాసు

కే. ఆర్. కే. అయ్యంగార్, మేనేజరు.

సౌత్ ఆర్కాట్ పేట (సబ్ ఆఫీసు)

ఆర్. వేణుగోపాల్, మేనేజరు.

THE UNITED COMMERCIAL BANK LIMITED

యునైటెడ్ కమర్షియల్ బ్యాంక్ లిమిటెడ్

2. రాయల్ యెక్స్‌ఛేంజి స్టేస్. కలకత్తా.

చందాచేసిన మూలధనము .... రు. 4 కోట్లు

చెల్లించిన మూలధనము .... రు. 2 కోట్లు

రిజర్వు ఫండు .... రు. 7½ లక్షలు.

డైరెక్టరు వర్గము:

శ్రీ జి. డి. బిర్లా (చైర్మన్)

శ్రీ రమణలాల్ జి. సరయ్యా (వైస్-చైర్మన్)

ఎం. ఏ., ఇస్పహాని (వైస్-చైర్మన్)

శ్రీ అనంతచరన్‌లా

" మహాదేవ్ ఎల్. దహానుకర్

" నవీన్‌చంద్ర మహతాలాల్

" మదన్‌మోహన్ ఆర్. రూయా

" మోతీలాల్ లఖోటియా

" లైజ్‌నాథ్ జజూ

" ఈశ్వరీప్రసాద్ గోయెంకా

సర్ ఆదంజీహాజీ దాదూ కె.సి.

ఆన్నివిధముల బ్యాంకింగువ్యాపారము చేయబడును.

శ్రీ బి. టి. తాకూర్, జనరల్ మేనేజరు.

ఇండియా అంతటను విదేశములలోను బ్రాంచీలు మే ఆఫీసులు కలవు.

సౌందర్యముయొక్క ప్రాముఖ్యత నిలబెట్టుట

ముఖ్యమైన అన్ని విషయాలలో వనితలకు చిన్నతనములో తమ తల్లులకంటె మంచి సలహాను ఎవరు యివ్వలేరు. ఈ తల్లి తనకుమార్తెకు ముఖ్యముగా బోధించినదేమంటే, పియర్సు సబ్బు నిర్మలమైన నీటితో తన చర్మసౌందర్యమును నిలబెట్టుకొనుటయే. ఈ వద్దతిని తన తల్లివద్దనుంచి నేర్చుకొని అనుసరించుచున్నది. ఇదే ఆమె సౌందర్యము చెడకుండా వుండుటకు కారణము. తన కుమార్తెకూడా యీ విధంగానే చేయుచున్నది. కనుక ఆమెయొక్క సౌందర్యము కూడా ఏమాత్రము చెడకుండా వుంటుంది.

ఇండియాలోనలభై సంవత్సరములనుంచి అందమైన స్త్రీలు ప్రత్యేకముగా పియర్సునే వాడుచున్నారు. దీని పరిమళము, మృదువైన నురుగు దీనికి సబ్బులలో ప్రాముఖ్యత నిచ్చినవి.

పియర్సు సబ్బు

శాశ్వతముగా సౌందర్యమును కాపాడుటకు

TG. 39-172 TL A & F PEARS, ISLEWORTH, ENGLAND



రొంప, గొంతునొప్పి, వీటితో సామాన్యదగ్గు ప్రారంభమవుతుంది. ఇందులో ప్రమాద మేముందని తగిన శ్రద్ధతీసుకొనరు. రాత్రి అంతా నిద్రలేక బాధపడినా నిర్లక్ష్యంచేస్తారు. అక్కడే ప్రమాదం. మన వూపిరి తిత్తులు అతిసున్నితమైన ధాతువులతో చేయబడుట వలన ఎడతెగని దగ్గును తట్టుకొనజాలవు.

గ్లికొడిన్ టెర్ప్ వసాకా దగ్గు నివారించ గలదని రుజువైన దివ్య ఔషధము. డాక్టర్లందరిచేత ఎన్నబడినది. దానిలోవున్న ప్రశస్తమైన మూలికలు దగ్గు మూలస్థానమును ప్రవేశించి అచ్చటి దోషమును తొలగించి దగ్గును పూర్తిగా నివారించు శక్తిగలవి.

ప్రమాదకరమైన వ్యాధి లక్షణములున్నప్పుడు మీ డాక్టరు సలహా తీసుకొనండి.

గ్లికొడిన్ టెర్ప్ వసాకా

దగ్గును వుపశమించి, నివారించును

అలంబిక్ కెమికల్ వర్క్సు కంపెనీ, లిమిటెడ్, బరోడా

AL 258—Telugu

మద్రాసు ప్రెసిడెన్సీకి సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
అలెంబిక్ డిస్ట్రిబ్యూటింగు యేజన్సీ (మద్రాసు)
154, నైనియప్పనాయక్ వీధి, పి. టి. మదరాసు.

నెజిల్స్ మాల్టెడ్ మిల్క్

విటమిన్ "బి" అదనముగా చేర్చిన

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra PatrikaPress, No. 7, Thambu Chetty Street, G. T. Madras.

వార్తావళి

భీమునిపట్నంలో ఎస్. వి. జగ్గారావు నాయుడుగారు పెద్దాపురం మ్యునిసిపల్ కమిషనర్ గాజ్ఞాప్తి సందర్భంలో బారికి యువజన సంఘంవారు అల్పాహార విందు చేశారు.

పాలనుమ్మి పద్మరాజు గారు పిఠాపురం రాజావారి కాలేజీ వదలి, భీమవరం కాలేజీలో కెమిస్ట్రీ ప్రొఫెసరుగా చేరినన్న సందర్భంలో కాకినాడలో ఈ 8 న శ్రీపాద రామయ్య (చైర్మన్) గారు, ఎం. వి. శాస్త్రిగారు మున్నగువారు అల్పాహారవిందు చేశారు. "పా. ప." గారినినుంచి జేవులపల్లి కృష్ణశాస్త్రి గారు మాట్లాడారు.

వేమన ఆంధ్రభాషా నిలయము, (నాంపల్లి హైదరాబాదు) 22-వ వార్షికోత్సవం ఈ 3, 4 తేదీలందు జరిగింది. మునిమాణిక్యం నరసింహారావుగారు హాస్యం దాని స్వరూప ప్రయోజనాలను గూర్చి మాట్లాడారు. నిలయాధ్యక్షులు అక్కిరాజు పల్లి జానకిరామారావుగారు నరసింహారావు గారిని సన్మానించారు.

కొంపంగిలో ఈ 7 న గాంధీ గ్రంథాలయం బిల్డింగుకు కోకా వెంకటస్వామి నాయుడు దంపతులు శంఖుస్థాపన మహోత్సవం జరిపారు.

డాక్టర్ వై. సూర్యనారాయణ రావు గారి అధ్యక్షతను బెజవాడలోని వెంకటేశ్వర ఆయుర్వేద కళాశాల విద్యార్థి సంఘ వార్షికోత్సవం జరిగింది. ఈదఫా కాంగ్రెసువారు తాము దేశీయవైద్యాన్ని ఏవిధంగా ప్రోత్సహించ దలచినదీ ఎన్నికలకు ముందుగానే తెలిపి చేయాలని తీర్మానించారు.

ఒంగోలులో మంచెర్ల వెంకట పున్నయ్యగారి అధ్యక్షతను ఈ 7 న కొప్పరపు కుమారకవులు అష్టావధానంచేశారు. కొప్పరపు రామారావుగారు అవధానులకు రు. 116 లు బహూకరించారు.

కొప్పూరు రేంజి హెల్తు ఇన్‌స్పెక్టరు పాలకోడేటి రామలింగేశ్వర రావు గారు న్యాయశాస్త్ర విద్యాభ్యాసానికి పూనా వెళ్లేసందర్భంలో ఆకెళ్ల లక్ష్మణరావు గారి అధ్యక్షతను బరంపురంలో సభజరిగింది. అల్పాహారవిందూజరిగింది.

నిజామాబాద్‌లో ఈ 5 న పం. రమేశ చంద్ర శాస్త్రిగారి అధ్యక్షతను సభజరిగింది. దయానంద మహర్షి నిగురించి పలువురు ఉపన్యసించారు.

పెనుకొండలో ఆనందాశ్రమం 2 వ వార్షికోత్సవం జరిగింది. బీదలకు అన్నప్రదానం చేయబడింది.

నంద్యాలలో వేరుశనగ పప్పు వ్యాపారుల సంఘం ఏర్పాటు అయింది. మేకం శివయ్యశెట్టిగారు అధ్యక్షులుగా, వర్తం శెట్టి జంబులన్నగారు కార్యదర్శిగా కార్యవర్గం ఎన్నికలు జరిగినవి.

విశాఖపట్నం వి. సి. సి. డిస్టిలరీ కార్మికుల స్వయసమావేశం కె. అప్పల స్వామిగారి అధ్యక్షతను జరిగింది. రాబోయే ఎన్నికల సందర్భంలో స్వార్థపరులు కాపట్టిన్నీ, కార్మికశ్రేయోభిలాషులనట్టిన్నీ ప్రజానాయకునికే తమ ఓట్లు యివ్వడానికి తీర్మానించారు.

నంద్యాల డివిజనల్ డెవలప్‌మెంటు వారు దేర్పాటు చేసిన పారిశ్రామిక, వ్యవసాయ ప్రదర్శనం ఐ. డి. యన్. సాహెగారిచే ప్రారంభింపబడింది. దేశపాండ్య సుబ్బారావు, డాక్టరు ఎం. జే. సామ్యుయల్‌గార్లు వ్యవసాయ ఆర్థిక అభ్యుదయాన్ని గూర్చి ఉపన్యసించారు.

భట్టిప్రోలు కొర్తపేటలో సుజ్ఞాన గ్రంథనిలయం కార్యంపూడి నాగేంద్రుడు గారి అధ్యక్షతను స్థాపింపబడింది.

బెజవాడ నగరంలో మరుపిళ్ల చిట్టిగారు పట్టాభి గ్రంథాలయ ప్రారంభం చేశారు.

ధర్మవరంలో వెంకటస్వామినాయుడు గారి వార్షిక సందర్భంలో బీదలకు అన్నప్రదానం జరిగింది.

బాపట్ల తాలూకా చేసేత పారిశ్రామికుల సంఘం కార్యనిర్వాహకవర్గం ఎన్నికలు జరిగినవి. బండ్ల వెంకయ్యగారు అధ్యక్షులు ఉపాధ్యక్షులు గుద్దంటి శేషయ్యగారు, జి. కోటయ్యగారు కార్యదర్శి, గాజ్రం కోటయ్య, కె. సూర్యనారాయణ గార్లు సంయుక్త కార్యదర్శులు సర్వసభ్య సమావేశం అక్కరాతి రంగనాయకులుగారి అధ్యక్షతను జరిగింది. తాలూకా సంఘమును రాష్ట్రసంఘమునకు అనుబంధంగా చేర్చుటకు తీర్మానించిరి. వృత్తిసమస్యలకు సంబంధించి కొన్ని ముఖ్యతీర్మానాలు చేసి, తుఫాన్ బాధితులకు సహాయం చేయవలసిందని తీర్మానించిరి.

తిరుపతిలో శ్రీవెంకటేశ్వర సంస్కృత కళాశాల ఉపాధ్యాయుల సంఘాన్ని గత 29 న పరవస్తు రామానుజస్వామిగారు ప్రారంభించారు.

రాష్ట్రవార్తలు

భీమునిపట్నం

కుమిలి కోనాడ మొదలయిన గ్రామాలలో 49 మందికి మసూచికం సంభవించి, 15 మంది చనిపోయారు. ఆరోగ్యశాఖవారి వాక్సినేషన్ చేశారు.

గుడివాడ

పట్టణ కాంగ్రెసుకమిటీ మూడెడ్ల రామారావుగారి అధ్యక్షతను ఈ 4. న సమావేశమైంది. రామమనోహర లోహియా గారు ప్రమాదకరమైన జబ్బులో ఉన్నందున వారిని విడుదలచేయాలనీ, వారి మీద విచారణను విరమించుకోవాలనీ ప్రభుత్వాన్ని సభవారు కోరారు.

నూజివీడు

ఇక్కడికి సమీపానఉన్న దిగవల్లిలో వెరువు తూముదగ్గిర రైతులకు, తూము కాపలామనిషి రొంపిచర్ల ముత్యాలుకూ దెబ్బలాట జరిగింది. ముత్యాలు కత్తి పోటువల్ల వెంటనే మరణించాడు. పోలీసువారు దర్యాప్తుమీద కొందర్ని అరెస్టు చేశారు.

పాతకేటలో మొగిలిగిద్ద వేంకాయమ్మ (నాయీ బ్రాహ్మణులు) గారి యింటినిఅనుమానంమీద పోలీసులు సోదా చేశారు. మూడుబండ్ల రాగి యిత్తడి సామగ్రి, దాదాపు 5 వేలు ఖరీదుచేసే వెండిసామగ్రి, బంగారుసామగ్రి 5 వేలు చేసేదీ దొరికింది. వాటిని పోలీసు స్వాధీనం చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

కాకినాడలో కట్టెలఇబ్బంది

కాకినాడ, నవంబరు 9 : కాకినాడలో వంటచెఱకు కొనుక్కునేవారి ఇబ్బందులు తెలియజేయుటకుగాను కె. సీతారామయ్య, శ్రీ ఎం. వి. బి. కె. రంగాచారి, ఎం. వి. శాస్త్రి, చిక్కా సూర్యనారాయణ, చిట్టూరి రంగయ్యగార్లతో కూడిన రాయబారము ఈ 14-వ తేదీన తూ. గో. జిల్లా కలెక్టరుగారివద్దకు వెళ్లుచున్నది.

ఈలోగా 1,500 మంది పౌరుల సంతకాలతో వంటచెఱకు కొనుక్కునే సందర్భమున కాకినాడపౌరులు పడియిబ్బందులు తెలియజేస్తూ జిల్లాకలెక్టరుగారి కొక విజ్ఞప్తి అందజేయబడింది. విజ్ఞప్తిలో ఈ అంశాలున్నవి.

ప్రత్యేకవ్యక్తులకు ఫారెస్టుకూపు వేలం వేసే ప్రస్తుత ఏర్పాటు నిలుపుదేసి, ప్రభుత్వమువారే పూర్వంప్రకారం వంటచెఱకు డిపోల తెరచి వారి అధ్యక్షతక్రిందే నడపాలి. అమ్మగంధరలు సహేతుకమైన తక్కువేట్ల ననుసరించి నిర్ణయించాలి. నగరంలో అనేకచోట్ల కట్టెలడిపోల నెలకొల్పాలి. డిపోమేనేజర్లు తూకం ఛార్జీలు వసూలుచెయ్యకుండా నిషేధించాలి. పచ్చి వంటచెఱకు బారువ 500 పౌనులకు బదులు 612 పౌనులకు నిర్ణయించాలనీ విజ్ఞాపనలో కలెక్టరుగారు కోరబడినారు.

గంజాం, విశాఖపట్నం జిల్లాలనుంచి కాంగ్రెసు అభ్యర్థిగా నిలబడిన న్యాయపతి నారాయణమూర్తిగారికి చేసేత పారిశ్రామికులందరూ వోటుచేయ వలసిందని చెన్నరాష్ట్ర చేసేత సంఘం ప్రధాన కార్యదర్శి ప్రగడ కోటయ్యగారు విజ్ఞప్తి చేస్తున్నారు.

చీరాల పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టరు కార్యాలయం చీరాలలో తెరువబడినది. గోళ్లమూడి శ్రీమంతు చౌదరిగారిని సర్కిల్ ఇన్‌స్పెక్టరుగ నియమించిరి. చీరాలలో విడిగా ఒక టపాపోలీసు స్టేషన్‌ను కూడా ఈ 1 వ తేదీన ఏర్పాటు చేసినారు.

కాకినాడ డి. డి. జ్ఞానమొలీపు (డిప్యూటీ ఇన్‌స్పెక్టరు ఆఫ్ లోకల్ బోర్డు)గారు నరసారావుపేట పురపాలక సంఘాన్ని తనిఖీచేశారు. నగరంలో మూడు నాలుగు ముఖ్యస్థలాల్లో పనమందిరాలను, చిన్నమార్కెట్లను పెట్టటం మంచిదని సలహా నిచ్చారు.

మద్రాసు ప్రభుత్వం 1945 వ సంవత్సరపు, సూచన నిషేధచట్టము ననుసరించి గుంటూరు నగరమును నిషిద్ధప్రాంతముగ ప్రకటించి వలసిందని ప్రభుత్వమును కోరుతూ గుంటూరు అన్నదాన సమాజం వారు తీర్మానించిరి. ఆంధ్ర విశ్వవిద్యాలయ పట్ట ప్రదానోత్సవ సందర్భమున గుంటూరు కేటాంచినప్పుడు అన్నదాన సమాజపు ఆవరణలో యాచకుల గృహము ప్రారంభోత్సవము చేయవలసిందిగా గవర్నర్ గారిని కోరుచు మరొక తీర్మానము చేసినారు.

గత జూన్ 2 వ తేదీన పెదప్రోలులో దివితాలూకా కాంగ్రెస్ సంఘం కార్యదర్శి యేశేశ్వరరావు కృష్ణమూర్తి గారిని కొట్టినారనే నేరం విచారించి అవనిగడ్డ మేజస్ట్రేటుగారు కమ్యూనిస్టు ప్రముఖులు మండవ శివరావు కృష్ణయ్య (రు 251-) చావ ఉమామహేశ్వర రావు (501-) ఏర్పూరు లీలా కృష్ణమూర్తి (357-) జరిమానా విధించారు.

నేడు నీ పండ్లు మెక్లియన్‌తో తోమితివా?

ఆ, నేవీలో మేము పరిశుభ్రముగ నుందుము

చురుకైన బాహ్యావ్యాపారముల జీవితము గడపువారందరును మెక్లియన్స్ టూత్ పేస్టునే ఎంచుకొందురు. నోటిని సుభ్రపరచి సుగంధపూరితము చేయు దాని చక్కని పరిమళము ప్రతివారికి ఇష్టము — ఇది ఉపయోగమునకు మితవ్యయము గలది; మరియు ఉదారమైన పైజు ట్యూబులలో అమ్మబడును.



అందరు కెమిస్టులవద్ద స్టోరులలోను దొరకును.

ఇండియన్ బ్యాంక్ లి.

హెడ్డాఫీసు:
"ఇండియన్ బ్యాంక్ బిల్డింగ్సు"
నార్తుటిచిరోడ్, మదరాసు.

లోకల్ ఆఫీసులు:

యెన్వ్లనేడ్, ట్రిప్లికేన్, మైలాపూరు, యెగ్మూరు, త్యాగరాయనగర్, మౌంటురోడ్డు, వరళువాకం.

బొంబాయిలోను, మద్రాసు ప్రెసిడెన్సీలో అన్ని ముఖ్యమైనస్థలాల్లో బ్రాంచీలు వబ్‌ఆఫీసులు కలవు.

డిపాజిట్లు చేసి, చందా చేయబడిన

మూలధనము	రు.	67,23,400
వెచ్చించినమూలధనము	..	40,21,923
రిజర్వుఫండు	..	53,92,468
30-6-45 తేదికి డిపాజిట్లు		12¾ కోట్లు

అన్నిరకముల బ్యాంకింగు వ్యాపారము చేయబడును

వివరములకు బ్యాంకు యే ఆఫీసుకైనవ్రాసి తెలిసికొనవచ్చును.

ఎస్. గోపాల అయ్యర్,
కార్యదర్శి.

B N 101.

ద్రాక్షపండ్లలోని మహత్తర గుణమేకాక చేదు మరియు లోహ లవణములు చేరియున్నవి

ద్రాక్షపండ్లలోని శక్తికరమైన గుణాలు అన్ని నియోగ్రాప్సాలో పెంపొందింపబడ్డాయి. ఇదే కాకుండా నియోగ్రాప్సాలో రక్తవృద్ధికొరకు ఐరన్, తన్నశక్తికై బిట్టర్సు చేర్చబడినాయి.

"నియోగ్రాప్సా"లో హానికరమూ, అలవాటయే గుణమూగల పదార్థాలు కాని, ఆర్సెనిక్ కాని ఏమాత్రమూ లేవు.

నియో గ్రాపా

ప్రతిబాటిలు 22 టాన్సుల సీసాలో దొరుకుతుంది వెల రూ. 5-8-0

బిర్లా లేబరేటరీస్ మందులలో నొకటి

సేల్స్ ఆఫీసు: 64, పరూరియా హాట్ స్ట్రీట్, కలకత్తా.

మదరాసు ప్రెసిడెన్సీకి సోల్ డిస్ట్రిబ్యూటర్లు:—దాదా అండ్ కో., 86, నైనియప్పనాయక్ వీధి, పూర్కుటాన్, మదరాసు.

డి. ఎం. ఎం. స్పెషల్ జవ్వాది వత్తులు

జవ్వాదివత్తులలో శ్రేష్ఠమైనవి(రిజిస్టర్డు)

M. MUDDANNA & SONS B CITY D DMM M ట్రేడ్ మార్కు.

ఆహ్లాదకరమైనవి - మంచి పరిమళయుతమైనవి

అంటువ్యాధులను రానీయవు

దేవాలయములు, మఠములు, చర్చీలలోని పూజలకు అవసరమైనవి. పడకగదులలోను, విందులలోను, చావడిలోను భోగకరములైనవి. ఒకసారి వాడిన వీటి గుణము మీకే తెలియును. ఒక శేరు (24 తూలి) రు. 12/- పోస్టేజి వేరు.

ఎం. ముద్దన్న అండ్ సన్సు,
పర్ ఫ్యూమర్సు 158, అవెన్యూరోడు, బెంగుళూరుసిటీ.
జాబులు యింగ్లీషులో వ్రాయుడు.

WPSMM 1

ఉడ్వర్డ్స్ గ్రైప్ వాటర్ బిడ్డలకు వేసవి రాత్రుల యందు మంచి నిద్ర నిచ్చును

WOODWARD'S
GRIPE WATER
keeps baby well

"పాడుంటా పోరాడు" గుర్తుగలదే అసలైన వుడ్‌వర్డ్సు గ్రైప్‌వాటర్ కాబట్టి తమ బిడ్డలకేమం కావలై తల్లులు దీనిని దాగా గమనించవలెను

I.WW187-117 TEL W. WOODWARD LTD LONDON, ENGLAND.

Kirloskar సెంట్రిఫ్యూగల్ పంపులు

శ్రేష్ఠమైన సామానులతో ఆధునికమగు యింజనీరింగ్, డిజైను ప్రకారము తయారు చేయబడినది.

- సైడ్ సక్షన్ పంపులు
- హారిజంటల్ స్ప్లిట్ కేసు (సింగిల్ మరియు టు స్టేజిపంపులు)
- మలినము అడ్డపడనిపంపులు



కెపాసిటి 10 జి. పి. ఎం. నుండి 2000 జి. పి. ఎం. వరకు

కీర్ సోల్యూషన్‌కు, నేతమిల్లులలో యితరపనులకు కావలసిన అన్ని ప్రత్యేకమగు క్యాను ఐరన్ పంపులను తయారుచేయుదుము.

KIRLOSKAR BROTHERS, LTD., KIRLOSKARVADI.
కిర్లాస్కర్ బ్రదర్సు లిమిటెడ్., కిర్లాస్కర్ వాడి.